# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 26, ఏప్రిల్ 2025 | 16 పేజీలు





## సస్పెన్షన్‌లో ఉన్న డిటివో ఇంట్లో ఎసిబి సోదాలు



తనిఖీలు చేస్తున్న ఎసిబి అధికారులు

2లో..

## ఫామ్ హౌస్ దాటని కేసీఆర్...
# ఇప్పుడు జనంలోకి ఎందుకు...



- చట్టాలు చేసే సభలో కనపడని వ్యక్తి...
- ఏ ఒక్కరోజు ప్రతి పక్ష హోదా కు న్యాయం చేయని నాయకుడు..
- నెల విడిచి సాము చేయడం ఎంత వరకుసబబు...
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ భవిష్యత్‌కు పరీక్షనా?
- అధికారంలో ఉన్నప్పుడు ఒంటెద్దు పోకడలు..
- ఇంకా నిరంకుశ పాలన మరువని రాష్ట్ర ప్రజలు..
- గతంలో డబ్బులకు లొంగని రాష్ట్ర ప్రజలు ..
- నేడు కోట్లు కుమ్మరించినా ఆదరణ అంతంతే...
- మభ్యపెట్టితే రాష్ట్ర ప్రజలకు అసలు రూపం తెలుసు...

2 లో..

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త : భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో రేపు భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరిగాయి. లక్షల మంది జన సమీకరణతో సభ దద్దరిల్లలని ప్రణాళికలు చేశారు. గత నెల రోజులుగా రోజుకో రకంతో జనాల్లోకి పోవాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. అస్సలు ఈ సభ ఎందుకనే ప్రశ్న జనాల్లో మెల్లగా వచ్చింది. దీంతో ఎవరికి లాభం. జనాల్లకు ఏమి మెసేజ్ ఇవ్వబోతున్నారు. అనే సందేహాలు కలిగిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నేలవిడిచి సాము చేసినట్టు చట్టాలు చేసే సభలో కనపడని వ్యక్తి, నాయకుడు ఇప్పుడు ఏమి చెప్పబోతున్నాడు. ఫామ్‌హౌస్‌లోనే పరిమితమైన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఒంటెద్దు పోకడలు ప్రతి ఒక్కరికీ తెలుసు. గత ఎన్నికల్లో డబ్బు విచ్చల విడిగా కుమ్మరించినా అపజయం పాలయ్యారు. ఇప్పుడు కోట్లు ఖర్చు చేసి సభ పెడితే ఏమి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



### ఉగ్రదాడి మద్దతు పోస్ట్ పై
# మహమ్మద్ ఇమ్రాన్ అరెస్ట్



2లో..

**టెర్రరిస్ట్ మరణకాండకు సోషల్ మీడియా వేదికగా మద్దతు**

**కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన మాట్టెవాడ పోలీసులు**

వరంగల్ క్రైం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : జమ్మూ కాస్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో జరిగిన టెర్రరిస్ట్ మరణకాండకు నిరసనగా బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నిరసనను వ్యతిరేకిస్తూ ఉగ్రదాడికి మద్దతుగా సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మహమ్మద్ ఇమ్రాన్ అనే వ్యక్తిపై వరంగల్ డివిజన్ మాట్టెవాడ పోలీసులు 196, 353/1, 351/4 భారతీయ న్యాయ సేవా సమితి 2008 ప్రకారం కేసు నమోదు చేశారు.




# ఫామ్ హౌస్ దాటని కేసీఆర్...

# ఇప్పుడు జనంలోకి ఎందుకు...

మొదటిపేజీ తరువాయి

ఇటీవల అకాల వర్షాలు కురిసిన నేపథ్యంలో ఒక్క మాట మాట్లాడని నాయకుడు ఈ సభ ద్వారా ఏమి మాట్లాడుతారు. ఇంకా మాటలకు రాష్ట్ర ప్రజలు సముఖంగా ఉన్నారా అనే పరీక్ష చేసుకుంటున్నాడా.

**అల్లుడు ఎక్కడ ?**

వరంగల్ లో తీవ్ర చర్చ. వరంగల్ సభ సందర్భంగా హరీష్ రావు ఎక్కడ ? నాడు ఉద్యమ సమయంలో... ఉప ఎన్నికల్లో.... అన్నీ తానై పార్టీని నడిపించిన నేత ఇప్పుడు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదెందుకు ? నాడు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన అవమానం ...ఇప్పుడు సభ సందర్భంగా పునరావృతమవుతున్నదా ? వరంగల్ లో ఎక్కడ చూసిన ఇదే చర్చ. సభ ఏర్పాట్లపై కేటీఆర్, కవితల పర్యవేక్షణ. వారి అనుయాయులకే బాధ్యతలు. జిల్లాతో, నేతలతో ఎంతో అనుబంధం ఉన్న హరీష్ రావుకు ఏ బాధ్యత ఇవ్వకపోవటం పై ఆ పార్టీ శ్రేణుల అసంతృప్తి. ఏ నలుగురు కలిసినా ఇదే గుస గుస

**మరో పక్క ........**

హనుమకొండ లోని, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు . వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ , నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి . ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ..కేసీఆర్ వరంగల్ వచ్చి ఇక్కడి ప్రజలకు ఏం చెప్తావ్ అని ప్రశ్నించారు.

నగరానికి ఏటా 300 కోట్లు ఇచ్చిన వరంగల్ అమెరికా, ప్యారిస్ అయిందని చెప్తావా ?

జర్నలిస్టులకు ప్రపంచం అబ్బురపడేలా ఇళ్ల కట్టించానని చెప్తావా ?

రోడ్లు వేయించానని చెప్తావా ?

ఎయిర్ పోర్టు పునరుద్దరణ చేశానని చెప్తావా ?

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాడి సాధించానని చెప్తావా ?

ఏం మొహం పెట్టుకుని వరంగల్ వస్తావ్ అని అన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్ చేస్తానన్నావ్ .

మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల్లో చేసిన ఘనత నీది.

మా పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది, రైతాంగం భరోసాతో ఉంది, ప్రజలు వేధింపులు లేని పాలన చూస్తున్నారు, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, ఖర్గే ల మార్గదర్శనం లో సీఎం రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు పనిచేస్తున్న ముఖ్యమంత్రి మా రేవంత్ రెడ్డి . నువ్వు సీఎంగా ఉండి ఏనాడైనా ప్రజలు బాధలు పట్టించుకున్నావా ? సామాన్యులను కలిసావా ? ఎంఎల్ఏలకు అపాయింట్మెంట్ ఇచ్చావా ? మంత్రులను కలవని చరిత్ర నీది. సామాన్యులను సైతం కలిసే చరిత్ర మాది. నీకు కర్రుకాల్చి వాతపెట్టి ప్రతిపక్షానికి పరిమితం చేస్తే కూడా ఇంకా బుద్ది మార్చుకోలేదు.అసెంబ్లీకి హాజరుకాని నీకు సభ పెట్టే నైతిక హక్కు ఎక్కడిది ? ఈ సభ మీ పార్టీకి దింపుడుకల్లెం ఆశ. లక్షల కోట్లు అక్రమంగా సంపాదించిన డబ్బులతో పెడుతున్న సభ ఇది. ప్రజలు మొహం చాటేస్తే డబ్బులతో జనాన్ని తరలించాలని ప్రణాళికలు వేశారు. సభ కోసం రెండువేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. రైతుల భూములు ఆగం చేస్తున్నారు అని అన్నారు.

## సస్పెన్షన్‌లో ఉన్న డిటివో ఇంట్లో ఏసిబి సోదాలు



మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్25,ప్రభాతవార్త: మహబూబాబాద్ ఇంచార్జ్ డిటివోగా గతంలో విధులు నిర్వహించి ఎసిబి అధికారులకు దొరికి సస్పెన్షన్లో ఉన్న గౌస్‌పాషా తాను నివసిస్తున్న మహబూబాబాద్‌లోని తన ఇంట్లో శుక్రవారం ఎసిబి డిఎస్పి వై.రమేష్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఎటువంటి ఆధారాలు లభించలేదని ఎసిబి అధికారులు తెలిపారు.

## ఉగ్రదాడి మద్దతు పోస్ట్ పై మహమ్మద్ ఇమ్రాన్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ తూర్పు ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ బీజేపీ నాయకులు భాశెట్టి సాయి తరుణ్ సోషల్ మీడియాలో చేసిన పోస్టును వ్యతిరేకిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుణ్ణి అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలిపారు.


# అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**శివనగర్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలన**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

అర్హులైన ఇందిరమ్మ లబ్దిదారులను ఎంపిక చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులు ఆదేశించారు. బల్దియా పరిధి 34 డివిజన్ శివనగర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్మాట్లాడుతూ భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకుండా ఉండరాదని గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అర్హులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు ఎంపికైనవారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాత నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని అన్నారు. ఇళ్ల నమోదు కు ప్రభుత్వం రూపొందించిన పోర్టల్ లో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, నమోదు.చేసిన సమాచారాన్ని (డేటా) కమిషనర్ భౌతికం గా పరిశీలించారు. ఇళ్ల కేటాయింపుకు అర్హులైనా కదా అన్న విషయాన్ని డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధల మేరకు అత్యంత



పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు.వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో 24 డివిజన్లకు 24 మంది వెరిఫికేషన్ ఆఫీసర్లను వారికి సహకారం అందించడానికి వార్డు ఆఫీసర్లను కేటాయించడం జరిగిందని కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి రెవెన్యూ అధికారి శేహజాది బేగం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహైల్ వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో రాష్ట్ర ఐదవ ర్యాంకు సాధించిన పాతకోటి లక్ష్మీప్రణవి

బచ్చన్నపేట, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త :



ఇంటర్మీడియట్ స్టేట్ ఐదవ ర్యాంకును పాత కోటి లక్ష్మీప్రణవి సాధించింది. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన లక్ష్మీప్రణవి విద్యార్థిదశ నుంచే ఒక వ్యక్తి నిర్దిష్ట లక్ష్యం చేసుకుని చదివితే ఆ లక్ష్యాన్ని అవలీలగా చేరవచ్చని నిరూపించింది. వివరాల్లోకి వెళితే జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పాతకోటి మల్లేశం-పద్మ దంపతుల కూతురు లక్ష్మీప్రణవి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి లో 440మార్కులకు గాను 434మార్కులు సాధించి రాష్ట్రంలోనే ఐదవ ర్యాంకు సాధించిన వ్యక్తిగా నిలిచింది. లక్ష్మీప్రణవి రాష్ట్రంలో ఐదవ ర్యాంకు సాధించినందుకు గాను ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్, గ్రామస్తులు అభినందించారు. పై చదువులు చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

## వాహన దారుల సౌలభ్యం కోసం నీడతెరల ఏర్పాటు

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**అదాలత్ ప్రాంతం లో నీడ తెరలను పరిశీలించిన మేయర్...**



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వాహన దారుల సౌలభ్యం కోసం నీడతెరల ఏర్పాటు చేస్తున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. హన్మకొండ పరిధి అదాలత్ సిగ్నల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నీడ తెరలను మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రతి రోజు ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయి కి చేరుతున్న క్రమం లో నగర పరిధి లోని హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో వాహన దారులకు ఎండ నుండి ఉపశమనం కోసం సిగ్నల్ పాయింట్స్ వద్ద రెడ్ సిగ్నల్ పడినపుడు నిరీక్షించాల్సిన అవసరం ఉంటుందని ఎండ తీవ్రతల నేపథ్యంలో రక్షణ కోసం జీ డబ్ల్యూ ఎం సి తరపున నీడ తెర లను ఏర్పాటు చేస్తున్నామని హన్మకొండ ప్రాంతం లోని ప్రధాన కూడళ్ల ఐన అదాలత్ జంక్షన్ పోలీస్ హెడ్ క్వార్టర్ జంక్షన్ అశోక జంక్షన్ ములుగు రోడ్ జంక్షన్ కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ తో పాటు వరంగల్ ప్రాంతం లో పోచమ్మ మైదాన్ కాశిబుగ్గ, పోస్టాఫీస్ జంక్షన్ మరియు అవసరం మేరకు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ రవి కుమార్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి ఏ ఈ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్లీ బర్డ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**రిబెట్ ద్వారా రూ.15 లక్షల చెల్లింపు**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఎర్లీ బర్డ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం 5!! రిబెట్ అవకాశాన్ని వినియోగించుకొని శివనగర్ ప్రాంతంలో యాజమాని రూ.15 లక్షల చెక్ ను కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 30 లోగా ముందస్తుగా పన్ను చెల్లించే నగర వాసులు 5!! రిబెట్ అవకాశాన్ని వినియోగించుకొని పన్నులు చెల్లించాలని ఈ మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్**



నడికూడ, ఏప్రిల్ 25,ప్రభాతవార్త: చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభను దేశంలోనే అతిపెద్ద సభగా రికార్డుసృష్టించే విధంగా ఈ సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్పి నడిగూడెం మండల అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. ఈ నేల 27 న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సుమారు 1300 ఎకరాల సువిశాల ప్రదేశంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయని తెలిపారు.నడికూడ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సభకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వెంకటేష్ కోరడం జరిగింది.

## సైబర్ మోసాలతో అప్రమత్తంగా ఉండండి

నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



కొంత మంది సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ రవికుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణంలో సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్లో ఉన్న నగదును దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి మేము ఫలానా అంటూ గిఫ్టులు, ఇతర నగదు ఇస్తామని అకౌంట్లను ట్రాప్ చేస్తూ డబ్బులను లూటీ చేస్తున్నారని అన్నారు. సెల్ఫోన్లు వాడే వారు తెలియని నెంబర్లు వస్తే ఫోన్లు ఎత్తకపోవడం మంచిదన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు బైకులు ఇవ్వకూడదని, సెల్ఫోన్లను ఇవ్వవద్దని, ఈత కోసం చెరువుల వద్దకు పంపకూడదని అన్నారు. సైబర్ నేరాలతో పాటు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్ఐతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సులో ప్రయాణి సురక్షితం

### -నర్సంపేట డీఎం ప్రసన్నలక్ష్మి

నల్లబెల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిజీఎస్ ఆర్టీసి) మన అందరిని ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం అన్ని రకాల భద్రతతో పాటు సురక్షితమని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండును పరిశీలించారు. అనంతరం సౌకర్యాలపై ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల డైల్ యువర్ డీఎం కార్యక్రమం ద్వారా ప్రయాణికుల సూచనలు, సలహాలు స్వీకరించి వారి కోరిక మేరకు అదనపు బస్సు ట్రిప్పులను ఆయా ప్రాంతాలకు ప్రయాణికుల సౌకర్యార్థం పెంచడం జరిగిందన్నారు. ఆర్టీసి మనందరిని మన సంస్థను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ప్రైవేటు వాహనాల ప్రయాణం వద్దు మన ఆర్టీసి బస్సుల్లో ప్రయాణి ముద్దని ప్రయాణికులకు తెలియజేశారు. సమయపాలన పాటించి ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రయాణికులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన పిల్లల అశోక్ తండ్రి పిల్లల ఐలయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. ప్రార్థీవ దేహానికి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల యూత్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవివర్మ, బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, మండల నాయకులు బండారి ప్రకాష్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, వరంగల్ జిల్లా మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరి కోతి మమత, బూరగోని రమేష్, మడిపల్లి వినయ్, మాజీ సర్పంచ్ కొత్తకొండ శారద చంద్రమౌళి, బండి గవస్కర్, బూరగోని సుదర్శన్, బండి వెంకటేశ్వర్లు, మడిపెల్లి వెంకటేశ్వర్లు, బూరగోని మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

దుగ్గొండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ఈ నెల 27న ఎల్కతుర్తిలో తెలంగాణ రాష్ట్ర సమితి 25 సంవత్సరాల రజతోత్సవ భారీ బహిరంగ సభకు తరలిరావాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పల్లకొండ చంద్రశేఖర్‌రావు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, నీలం పైడయ్య, మేర్గు రాంబాబు, గుండెకారి రంగారావు, వల్లాటి కేశవరెడ్డి, గుండెకారి రవికుమార్, కామిశెట్టి ప్రశాంత్, శంకేషి కమలాకర్, చందు, నగరబోయిన తిరుపతి, కొట్టబోయిన స్వామి, సింగతి కార్తిక్, కొల్లూరి రామ్మోహన్, పూస రాజు, బూర్గు అశోక్, యాదగిరి మధు, కక్కెర్ల ప్రమోద్‌కుమార్, తోటకూరి రాజు, తొగరు వెంకటేశ్వర్లు, పల్లె రమేష్, కూస సుమన్, బిక్షపతి, శంకేషి మని తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో సిపిఆర్‌పై అవగాహన

చెన్నారావుపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ముగ్దుంపురం జయముఖి ఫార్మసీ కళాశాల యొక్క జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్పెషల్ క్యాంపులో నేడు సిపిఆర్ యొక్క ప్రాముఖ్యత, సిపిఆర్ చేసే విధానంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నేటి జీవన శైలిలో ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించకపోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులకు గువుతున్నారని ఒక మనిషి హఠత్తుగా అపస్మారక స్థితిలోకి వెళ్లి కిందపడి పోయినప్పుడు డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లే ముందు సిపిఆర్ వంటి ప్రథమిక చికిత్స అందించడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడుకోవచ్చు. శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మ్యానిక్యూన్స్ ఉపయోగించి ఫార్మ్‌డి విద్యార్థులైన అభిచంద్ర, ఆంక్షింత గ్రామస్తులకు సిపిఆర్ ఎలా చేయాలి ఎన్ని సార్లు చేయాలి, పిల్లలకు, పెద్దలకు సిపిఆర్ చేసే విధానంలో వ్యత్యాసం గురించి వివరించారు. గ్రామస్తులతో సిపిఆర్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ అశ్విన్‌కుమార్, అధ్యాపకురాలు శ్వేత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిసిసి సభ్యులు సొంటిరెడ్డి

నెక్కొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



నెక్కొండ మండలం సూరిపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రైవేటు మధ్య దళారీలకు ధాన్యం అమ్మి మోసపోకుండా, దూర ప్రాంతాలకు తరలించకుండా తమ చెంత ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, టీపీసీసీ సెల్ మండల అధ్యక్షుడు మదాటి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, సూరిల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మందుల కవిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

మల్హర్ రావు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల గాదంపల్లెకు చెందిన నల్లాల బుచ్చిరెడ్డి అనే రైతు యొక్క ఎద్దు ఉదయం పూట మేత కోసం వెళ్లగా వ్యవసాయ బోరు మోటర్ కు అమర్చిన విద్యుత్ తీగ కాళ్లకు చుట్టుకొని విద్యుత్ ఘాతంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు నల్లాల బుచ్చిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు లక్ష రూపాయల విలువ చేసే ఎద్దును కోల్పోవడం జరిగిందని తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

## ఆర్టీసి సేవలను మరింత మెరుగుపరచాలి

భూపాలపల్లి, ఏప్రిల్25, ప్రభాతవార్త

భూపాలపల్లి నుండి ఇతర కోల్‌బెల్ట్ ప్రాంతాలకు బస్ సర్వీసులను నడిపి ప్రయాణికులకు రవాణా సదుపాయాలను ఆర్టీసీ అందించాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి కోరారు. గత 30 సంవత్సరాల నుండి భూపాలపల్లి ప్రాంతంతో ఇతర ప్రాంతాల ప్రజలకు రవాణ పెరుగుతుందని, ఇక్కడి నుండి మంచిర్యాల, బెల్లంపల్లి, గోదావరిఖని వంటి ప్రాంతాలకు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు మాత్రమే నడుస్తున్నాయన్నారు. వేసవి కాలం వచ్చినందున ప్రయాణికులు అధిక సంఖ్యలో ఉండటంతో పాటు ప్రభుత్వం ఉచిత బస్ సర్వీస్‌ను కొనసాగిస్తున్నందున ఎక్కువ మంది ఆయా బస్‌లలో ప్రయాణించటం వలన ఇతరులు ప్రయాణం చేయటం కష్టంగా మారిందని అన్నారు. వారి కోసం డీలక్స్, లగ్జరీ, ఎలక్ట్రిక్ బస్‌లను నడిపించాలని కోరారు. ఈ విషయంలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు చొరవ చూపాలని చక్రపాణి కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

నల్లబెల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



మేడపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికను జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే ముగ్గు పోసుకునేందుకు సిద్ధంగా ఉండాలని ఇండ్లకు సంబంధించిన వస్తు సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన లబ్దిదారులకు సూచించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అర్హులైన లబ్దిదారులకు అందేవిధంగా చూడాలన్నారు. ఎలాంటి అవకతవకలు, సిఫార్సులకు తావులేకుండా నేరుగా లబ్ది దారులకు ఇందిరమ్మ పథకం చేరాలని ఆయన పేర్కొన్నారు. ఎంపిడివో నర్సింహమూర్తి, మండల పంచాయతీ అధికారి రవీందర్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, గ్రామస్తులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## దోమతెరలు వాడాలి

దుగ్గొండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. మన ఇంటి చుట్టు పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మన పరిసరాల ఆవరణంలో పగిలిన కొబ్బరి చిప్పలు, సీసాలు, టైరుముక్కలు ఉంచుకోవద్దన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎం కత్తి సరస్వతి, సరిత, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్, సాయికృష్ణ, చాణిక్య, ఆశాలు, సరళ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# ఉత్తమ అవార్డు అందుకున్న హెల్త్ అసిస్టెంట్

*భూపాలపల్లి, ఎప్రిల్25, ప్రభాతవార్త*

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రావుల శ్యాంప్రసాద్ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అడిషినల్ కలెక్టర్



విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ మదుసూదన్, జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి చేతుల మీదుగా రావుల శ్యాంప్రసాద్ ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఉత్తమ సేవా అవార్డు రావటం పట్ల పలువురు తోటి ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

## టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**ఎన్ హెచ్ ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్**

*మల్హార్‌రావు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పెహెల్గంలో ఈ నెల 23 టూరిస్టుల పై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని భూపాలపల్లి జిల్లా హెన్ హెచ్ ఆర్సీ ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎన్ హెచ్ ఆర్సీ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అధ్యక్షత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగ్రవాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్ లో అమాయక ప్రజల పై జరిగిన ఉగ్రదాడి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని, అమాయకుల ప్రాణాలు తీయడం పిరికి పందల హేయమైన చర్య అని అన్నారు. కాశ్మీర్ లో ప్రకృతి సంపదతో పర్యాటకం తిరిగి ప్రారంభమైందని అలాంటి చోట ఉగ్రవాదులు దాడి చేయడం అమానుష చర్యగా అభివర్ణించారు. మృతి చెందిన 30 మంది అమాయక ప్రజల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్సీ సభ్యుడు చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*మల్హార్ రావు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు,వల్లెంకుంట ,కొండంపేట మరియు ఇప్పులపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఫ్యాక్స్ ఛైర్మన్ఇప్ప మొండయ్య శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్,రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు. నాణ్యమైన,శుభ్రమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని అదేవిధంగా యాసంగిలో పండిన సన రకం దాన్యానికి 500 బోనస్ ప్రకటించడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగపరుచుకోవాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయిత రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కొండ రాజమ్మ, లకావత్ సవేందర్, కోడూరు మమత మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీజ, వ్యవసాయ విస్తరణ అధికారి అనూష మరియు రైతులు పాల్గొన్నారు.

## మల్లయ్య జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నీ

*కాళేశ్వరం, ఏప్రిల్ 24,ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, యువనేత శ్రీనుబాబు ఆశీస్సులతో కాళేశ్వరం లో శుక్రవారం లేతకరి రమ్యరాజబాబు ఆధ్వర్యంలో మల్లయ్య జ్ఞాపకార్థం ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంట్ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ జానీ, పాల్గొని వారు మాట్లాడుతు క్రీడాకారులకు క్రీడలు ఆనందాన్ని ఉత్సాహన్ని కల్గిస్తాయని వారు అన్నారు యువతకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఎల్లపుడు అండగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్, ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షేకిల్, గ్రామ ఉపధ్యక్షులు షేక్ బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్, హైధర్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జి ధరించి నిరసన

*కాళేశ్వరం,ఏప్రిల్ 24,ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జమ మాజీద్ కాశ్మీర్ పహోల్గంలో టూరిస్ట్ లపై జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి కాళేశ్వరం ముస్లీమ్ సోదరులు నల్ల బ్యాడ్జిలు ధరించి నివాళులు అర్పించారు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదలు చేశారు. పలువురు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సొసైటీ చైర్మన్

*మల్హార్ రావు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన దుబ్బేంకి శిరీష మహేష్ దంపతుల పుత్రిక అనన్య కర్ణ వేదన మహోత్సవం మరియు వారి పుత్రుడు నామకరణ కార్యక్రమం శుక్రవారం జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాడిచెర్ల సొసైటీ చైర్మన్ ఇప్పమొండయ్య చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ఆకుల శ్రీను, కాంగ్రెస్ యువ నాయకుడు మేనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పై అవగాహన కలిగి ఉండాలి

*కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



గర్భిణీలు, పౌష్టికాహారం పై అవగాహన కలిగి ఉండాలని గుండ్రాత్ పల్లి అంగన్వాడి టీచర్ వేమునూరి వెంకట్ లక్ష్మి అన్నారు. ఏప్రిల్ నెలలో నిర్వహించే పోషణ పక్వాడ్ కార్యక్రమాలు భాగంగా శుక్రవారం గుండ్రాత్ పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ లక్ష్మి మాట్లాడుతూ యుక్త వయసు బాలికలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. గర్భిణీ మొదటి రోజు నుండి రెండు సంవత్సరాలు నిండే వరకు 1000 రోజుల ప్రాముఖ్యత జాగ్రత్తలు సూచించారు. పౌష్టికాహారం ఉపయోగించే వంటకాలు తయారు చేయడం పై అవగాహన కల్పించారు. అందుబాటులో ఉండే ఆకుకూరలు, పాలు పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు మొదలగున్నవి తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండగలరని అన్నారు. రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన పిల్లలను పూర్వ ప్రాథమిక విద్య అందించడం వలన శారీరక మానసిక అభివృద్ధి పెరుగుతుందని తెలిపారు. గర్భిణీలను పాలింతలకు పరిసరాల పరిశుభ్రత పోషక విలువలతో ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, ఆయాలు, పలువురు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ హెల్త్ అసిస్టెంట్లకు ప్రశంసా పత్రాల అందజేత

*కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా కాటారం మండలకేంద్రంలోని పీహెచ్ సి లో హెల్త్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న కాపర్తి రాజు, తేజ సమ్మయ్యలకు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డీఎంఅండ్ హెచ్వో డాక్టర్ మధుసూధన్, జిల్లా మలేరియా స్పెషల్ ఆఫీసర్ ఉమాదేవిలచే ప్రశంస పత్రాలు అందించారు. మలేరియా వ్యాధి అరికట్టడంలో విశేష సేవలు చేసినందుకు గానూ ప్రశంసా పత్రాలు అందించామని మిగతా ఉద్యోగులు సైతం వీరిని ఆదర్శంగా తీసుకోవాలని పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ మోనిక ఈ సందర్భంగా వారిని అభినందించారు.

# పాలకుల విధానాలే కాంట్రాక్టు అధ్యాపకులకు శాపం

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*

వివిధ ప్రభుత్వాల పాలక విధానాలే నేడి యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు శాపంగా మారాయని, అనేక సంవత్సరాలుగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వివిధ ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు సరైనవేకరితో సమస్యను పరిష్కరించక యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేశాయని అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చేస్తున్న సమ్మె ఏడవ రోజుకి చేరింది. ఈ సమ్మెకు విచ్చేసిన ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపి రెడ్డి తన సంఘీభావంతో తెలియజేస్తూ సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలోదిన యూని వర్సిటీలో రోజురోజుకు సంక్షోభంలో పడిపోతున్నాయని, వివిధ ప్రభుత్వాలు సరైన దృక్పథంతో ఆలోచించకపోవడం మూలంగా అనేక సమస్యలు యూనివర్సిటీలలో తిష్ట వేశాయని, అందులో భాగంగానే కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ సమస్య సింహ భాగంగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ఆలోచిస్తుందని ఇన్నాళ్లు కాంట్రాక్ట్ అధ్యాపకులు వేచి చూశారని, గత పాలకుల నిర్లక్ష్య వైఖరిని కూడా అనుభవించిన మూలంగా నేడు రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలో సమ్మెలు జరుగుతున్నాయని ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారాన్ని వెతకాల్సిన



అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. సమ్మెకు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ గారూ తన మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.పీ కరుణాకర్ రావు, డా.సంకినేని వెంకన్న, డా.ఒ.రవీందర్, డా. శ్రీధర్‌కుమార్‌లోద్, డా. సాదురాజేష్, డా. జూలసత్య, డా.ఆరూరి సూర్యం, డా.సూర్యనారాయణ, డా.చంద్రశేఖర్, డా.నాగయ్య, డా.రఘు వర్ధన్ రెడ్డి, డా.ఫిరోజ్, డా. సతీష్ కుమార్, డా.రమేష్, డా. రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 900 మంది పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఐదవ రోజు శుక్రవారం కేయూ పరిపాలన భవనం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులను అబ్జార్షన్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా యూనివర్సిటీ లలో చేపట్టబోయే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలలో పార్ట్ టైం అధ్యాపకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవోజి నాయక్ డాక్టర్ మోహన్ డాక్టర్ ప్రగతి డాక్టర్ వినోద డాక్టర్ భాగ్యమ్మ డాక్టర్ మయూరి డాక్టర్ సరిత డాక్టర్ జోత్స్న డాక్టర్ శేషు డాక్టర్ శ్యామ్ సుందర చారి డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ ప్రసన్న డాక్టర్ రమేష్ డాక్టర్ సదానందం డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ సంజీవ్ డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ మాధవి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ ఏ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుంది

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం వారంరోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐదో రోజు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. పింగళి నరసింహారావు హాజరై ఖి మెథడ్స్ ఆఫ్ డాట కలెక్షన్ అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు అబ్జర్వేషన్, ఇంటర్వ్యూ, క్వశ్చనేర్ అనే వివిధ రకాల పద్ధతులు ద్వారా సమాచారాన్ని క్షేత్రస్థాయి నుండి సంగ్రహించవలసి వస్తుందని తెలియజేస్తూ ప్రస్తుత తరుణంలో సామాజిక శాస్త్ర పరిశోధనలో ఇంటర్నెట్, సాంకేతిక పరిజ్ఞానం, విషయపరిజ్ఞానాన్ని ఒక క్రమ పద్ధతిలో క్రోడీకరించడానికి దోహదం చేస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఒడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



## చెత్తబండి కోసం ఎదురుచూపు

వేలాపాల పాటించని మున్సిపల్ కార్మిక సిబ్బంది!!

ఇష్టారాజ్యాంగా చెత్తబండి!!

నల్లా నీళ్లకు టైమే లేదు!!

పట్టించుకోని అధికారులు



**(పరకాల ప్రభాత వార్త)** పట్టణంలోని మున్సిపాలిటీ వార్డులలో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన లేకపోవడంతో ప్రజలు అనేక సమస్యలకు గురవుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చెత్త ఎత్తుకుపోయే చెత్తబండి ఎప్పుడొస్తుందోనని ప్రజల ఎదురుచూపులకు.. హద్దే లేకుండా అయిపోయింది. 2,3 నెలలకు ముందు మున్సిపాలిటీ చెత్త బండి కార్మికులు క్రమం తప్పక వచ్చి, చెత్తను తీసుక పోయేవారు. ఈ మధ్య సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వస్తూ.., అదీ.. మైకునుండి ఖిచెత్త బండి వచ్చింది చెత్త వేయండిఖి అనే పాటతో కాకుండా, వెహికల్ హార్న్ తో వస్తుండడంతో ప్రజలు గుర్తించుకోవడంలో అయోమయానికి గురవుతున్నారు. మైకు పాట శబ్దం పెట్టుకుని రండి అని ఎన్నిసార్లు చెప్పినా.. పాడై పోయిందని, రిపేరులో ఉందని చెపుతున్నారు. ఇండ్లలోని కొంతమందికి ఆ చెత్త బండి శబ్దం సరిగా వినపడక చెత్తవేయలేకపోతున్నారు. అలాంటి కొందరు రాత్రి వేళలో తమ చెత్తను ప్రధాన రోడ్డుకు పక్కన పారబోస్తున్నారు. పై విధంగా చేతకాని కొందరు తమ చెత్తను ఇండ్లలో అట్లాగే దాచుకోవడంతో, ఆ పరిసరమంతా తిని పడేసిన మాంసము, గుడ్ల పొట్టు, నిన్నటి రోజున మిగిలిపోయిన అన్నం కూరలతో మురిగి దుర్గంధపు చెడువాసనకు ఈగలు దోమలు ఎలుకలు పందికొక్కులు దరిచేరి, తద్వారా ప్రజలకు రోగాలు అంటుకొని, దవఖానల చుట్టూ తిరుగుతున్నారు. మిషన్ భగీరథ నీళ్ల వచ్చే సమయము ఇదీ.. అని కచ్చితంగా మాత్రం చెప్పలేము. ఎందుకంటే ఒకరోజు ఏకువజామున, మరో రోజు ఉదయం 6 గంటలకు, 8 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు, 3 గంటలకు, 5 గంటలకు రాత్రి 9 గంటలకు ఇలా... వారి వీలును బట్టి లైన్ కు విడుస్తారు. సమయ పాలన లేకపోవడంతో డ్యూటీలకు వెళ్లే వారికి, సొంత పనులు చూసుకోను వెళ్లేవారికి నీళ్లు పట్టుకోవడం వీలు కుదరక బట్టలు స్నానాలు శుభ్రం చేసుకోవడానికి నీళ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు సమస్యలపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

## లోటస్ కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీ

**ఏప్రిల్ 25, శుక్రవారం హనుమకొండ టౌన్ :** హనుమకొండ లోటస్ కాలనీలో జమ్మూ కాశ్మీర్ లోని పైలగామ పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్య క్రమాన్ని ఉద్దేశించి మహేశ్వరం గౌరీ శంకర్ మాట్లాడుతూ ఉగ్రవాద చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. ఈ దాడి కేవలం హిందువుల పైనే జరిగిందని అన్నారు. భారత ప్రభుత్వం కాశ్మీర్లో దాడి చేసిన ఉగ్రవాదుల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మహేశ్వరం గౌరీశంకర్, శ్రీనివాస్ రెడ్డి, దివాకర్ రెడ్డి, నరసింహా రావు. దశరథ రామ్ రెడ్డి, సాంబన్న, వీరన్న, పుష్పలత, సంధ్య. అనిత, అన్నపూర్ణ, జ్యోతి తో పాటు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్ర సృష్టిస్తుంది

!! పట్టణ మహిళ అధ్యక్షురాలు గంట కళావతి



**పరకాల ఏప్రిల్ 25 (ప్రభాత వార్త)** ఈ నెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్ర సృష్టిస్తుందని బీఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గంట కళావతి ఒక ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ హయాం తెలంగాణకు స్వర్ణయుగమని, అభివృద్ధి పరుగులు పెట్టిందని, ఖిప్రతీ ఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లో సంతోషంఖి కనిపించిందని అమె గుర్తు చేశారు. రాష్ట్రానికి శనిలా దాపురించిన రేవంత్ హయాంలో ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం కనిపిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం మసకబారుతోందని కళావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిఎన్నికల హామీలను మొత్తం పాతరేసిన కాంగ్రెస్ పదహారు నెలల పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరన్నారు. వరంగల్ బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్ సర్కార్ పతనం ఆరంభంకాబోతుందన్నారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కేసీఆర్ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈనెల 27 న ఎల్కతుర్తి వద్ద జరగనున్న బీఆర్ఎస్ ప్లీనరీ మహాసభకు తరలివెళ్లేందుకు పరకాల పట్టణ వ్యాప్తంగా గులాబీ శ్రేణులు సమాయత్తం కావాలని కళావతి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సహం తెలంగాణ ఇంటి పార్టీ పండుగగా అమె అభివర్ణించారు. ఎల్కతుర్తి కి తండోప తండాలుగా తరలిపోయి కేసీఆర్ నాయకత్వానికి అండగా నిలుద్దామని స్పష్టం చేశారు. పరకాల నుండి ఎల్కతుర్తి వరకు గులాబీ మయం చేద్దామని, దారి పొడవునా ఖిజై తెలంగాణ,జై కేసీఆర్ఖి నినాదాలతో మారుమోగిద్దామని అన్నారు. వరంగల్ పార్టీ మహాసభకు నేతలు, కార్యకర్తలు గులాబీ దుస్తులు ధరించి కదం తొక్కాలని సూచించారు.

## హౌసింగ్ బోర్డ్ అధ్యక్ష ఎన్నికల్లో కొండ నాగరాజు ముందంజ



**ఏప్రిల్ 25,ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :** ప్రతిష్టాత్మ కంగా జరుగుతున్న హనుమకొండ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న కొండ నాగరాజు తనదైన శైలిలో ఎన్నికల ప్రచారంలో ముందంజ లో ఉన్నారు. శుక్రవారం జరిగిన ఇంటింటి ప్రచారంలో భాగంగా కాలనీ లో పలు వీధులలో పాదయాత్ర నిర్వహించారు. కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. గత 30 సంవత్సరాల కాలనీ వాసులకు పరి చయంగా వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్ష ఎన్నికల్లో తనను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులు జినుకుల లక్ష్మణరావు, శ్రీనివాస్, కిషోర్, వేల్పుల అనిల్, ప్రభాకర్, లింగమూర్తి, రవి ప్రశాంత్ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి.

**శాయంపేట, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త)** రజదోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ పిలుపునిచ్చారు. గండ్ర దంపతుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గాదె రాజేందర్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఎలుకతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభకు ప్రజలు, యువతి యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ధైనంపల్లి కరుణ్ బాబు, రంగు మహేందర్, ధైనంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్

కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ 30 రోజుల్లో

మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాల మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యుటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. జిల్లా





కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులు బాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించు కోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలసి మండల పరిధి లోని కళ్యాణ లక్ష్మి, షాదిముబారాక్ చెక్కులను 15 మంది లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పలనాయుడు, వెంకటాపురం సిఐ బండారు కుమార్ ,తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, వెంకటాపురం,వాజేడు ఎస్సై లు కొప్పుల తిరుపతి,కృష్ణప్రసాద్ ,మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్, స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు

**ములుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ' 'ప్రపంచ మలేరియా దినోత్సవ "ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జెండా ఊపి ప్రారంభించినారు. ఈ ర్యాలీ జిల్లా ప్రధాన హాస్పటల్ ములుగు నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ మీటింగ్ వరకు, దోమల అంతం మన పంతం, దోమతెరలు వాడండి ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం!! డ్రైడేను పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, నీటి నిల్వ లపై మూతలు పెట్టుకోవాలని, మొదలగు నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు వెంకటాపురం ( ములుగు) సిబ్బందితో ఏర్పాటుచేసిన మీటింగ్ ను ఉద్దేశించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకోవడం ప్రజలలో అవగాహన పెంపొందించడం కొరకేనని," మలేరియా వ్యాధి అంతం అది మనతోనే సాధ్యం" అనే ఈ సంవత్సరం థీమ్ తో పనిచేయాలని,మలేరియా వ్యాధి నియంత్ర ణలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే మలేరియా వ్యాధిని అరికట్టవచ్చునని వైద్య ఆరోగ్యశాఖ మరియు పంచాయతీరాజ్




శాఖలు సంయుక్తంగా పనిచేసి, మలేరియా వ్యాధి వ్యాప్తిని మరియు మలేరియా వ్యాధిని నియంత్రించ వచ్చునని తెలిపారు. అనంతరం "మలేరియా వ్యాధిని అంతం చేయాలని" వైద్య ఆరోగ్య శాఖతో , డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు " ప్రతిజ్ఞ ను" చేయించారు. నీటి నిల్వలు లేకుండా చేయడం, నీటి నిలువులపై మూతలు పెట్టుకోవడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం లాంటి చర్యలు చేపడితే దోమలు పుట్టకుండా చేయవచ్చునని, దోమతెరలు వాడడం, శరీరాన్ని పూర్తిగా కవర్ అయ్యే దుస్తులను ధరించడం, మస్కిటో కాయిలను వాడడం లాంటివి చేయబడితే దోమలు కుట్టకుండా చేయవచ్చునని తెలిపారు. దానితో పాటు ప్రతి శుక్రవారం" డ్రైడేను "పాటించడం లాంటివి కూడా చేయాలని తెలిపారు. అటు తరువాత జిల్లా ప్రోగ్రాం!! కీటక జనిత నియంత్రణాధికారి డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, వర్షాకాలంలో నీటి నిల్వలు ఉన్న కాలువలపై, ఆంటీ లార్వా స్ప్రే చేయడం, నీటి నిలువలలో ఆయిల్బాల్ వేయడం, వైద్య సిబ్బంది గ్రామాలలో, గ్రామ సభలు, శానిటేషన్, పొదుపు సంఘాలు, యువజన సంఘాలతో మీటింగ్ నిర్వహించినప్పుడు దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తీసుకోవలసిన నివారణ చర్యలపై ప్రజలకు మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని, గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయ సహకారాలను తీసుకొని, దోమల వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. మలేరియా వ్యాధి తీవ్రత ఉన్న ప్రాంతాలకు దోమతెరలు పంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో. సంపత్, ఏ ఎం ఓ దుర్గారావు, సబ్ యూనిట్ ఆఫీసర్ .సాంబయ్య సూపర్వైజర్స్ దేవమ్మ ,నిర్మల మేరి, కమల, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్ ,వెంకట్ రెడ్డి ,రాజయ్య, హరి హరినాథ్ ,రవి, పూల్ బంద్, ఉమా ,కౌసల్య, అప్సర, రమా, తిరుమల ,కల్పన ,ఉపేంద్ర, అనురాధ ,శారద, లత మరియు రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపురం ఆరోగ్య కేంద్రాల( ములుగు)ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## భూభారతి చట్టం ఒక చారిత్రాత్మకం

భూభారతితో పేదల కు న్యాయం కాంగ్రెస్ పార్టీ

బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్



**ములుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** భూభారతి చట్టంతో పేద రైతులకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత పాలకులు చేసిన తప్పిదాలతో ధరణి కారణంగా రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను అర్థం చేసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్ఓఆర్ చట్టంతో సులభంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. రైతులు మోకాపై ఏళ్ల తరబడి ఉండి పట్టాదారు పాసుపుస్తకం పొందిన వారికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో పేద రైతులు భూ సమస్యలపై ఫిర్యాదు చేసిన వారికి న్యాయం చేయలేక నిస్సహాయంగా ఉండే పరిస్థితి వచ్చేదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టంతో బాధితులకు సాయం చేసే అవకాశం లభించిందని వంగ రవి యాదవ్ పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రోజుల్లో రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం అందుతుందని పాత అర్జీలకు సాదా బైనామాలకు భూభారతితో పరిష్కార లభిస్తుందని ఆయన వివరించారు.

## నాంచారమ్మ జాతర పనులు ప్రారంభం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



నాంచారమ్మ దేవతను అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించు కోవాలని ములుగు జిల్లా ఆదివాసి తెలంగాణ ఎరుకల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రామంజపురం గ్రామ సమీపంలో గల నాంచారమ్మ ఆలయ ప్రాంగణంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆదేశాల మేరకు నాంచారమ్మ జాతర ఏర్పాట్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి మాట్లాడుతూ.. 812 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయం జాతర మే 12న అంగరంగ వైభవంగా డప్పుచప్పులతో, బోనాలతో, శివసత్తులతో ఊరేగింపుగా అమ్మ వారి జాతర జరుగుతుందని, ఈ జాతరకు ఆదివాసి ఎరుకల కులస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ జాతరకి రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పివో లను ఆహ్వానిస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, బంగారయ్య, బాబు, ప్రధాన కార్యదర్శి ఎల్లస్వామి, కోశాధికారి సురేష్, సహాయ కార్యదర్శులు పరమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప మహా అద్భుతం

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శుక్రవారం స్లొవేకియా దేశానికి చెందిన జాన్ ఒండే సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు వారికి అందించారు. అనంతరం టూరిజం గైడ్ విజయ్ ద్వారా ఆలయ చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రామప్ప కట్టడం చాలా అద్భుతమని, శిల్పాలు చాలా అందంగా ఉన్నాయని, ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని, రామప్ప చెరువు, ప్రకృతి అందాలు అమోఘమని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును తిలకించారు.

# భూదార్ తో భూ సమస్యలన్నీ పరిష్కారం

### భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు...



**ప్రభాత వార్త వాజేడు** భూదార్ తో భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం వాజేడు మండలంలో పర్యటించిన ఆయన మండలానికి మంజూరైన 33 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల తల్లిదండ్రులకు పెళ్లి చేసిన అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదని లక్ష్యంతో ప్రభుత్వం ఆడపిల్ల తల్లిదండ్రులకు ఆసరాగా కళ్యాణి లక్ష్మి రూపంలో నగదు ఇస్తుందని అన్నారు. ఆడపిల్ల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసాగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లు పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో భూ సమస్యలు పరిష్కరించడం కోసం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా భూధార్ ని తీసుకొని వచ్చిందని దీనితో రాష్ట్రంలోని అన్ని భూములకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో భూ సమస్యలు పరిష్కారం కాకుండా అనేక ఏళ్లుగా ఎదురు చూస్తున్న వాటికి భూదార్ ద్వారా పరిష్కారం లభిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరుగారంటీల్లో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు, 500 కు గ్యాస్ లాంటి పథకాలను అమలు చేయడం కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని ఆయన తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలోని మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు కుమార్తె పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. అనంతరం పేరూరు కృష్ణాపురం గ్రామాల నుండి వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లలో అందరికీ న్యాయం చేస్తామని మొదటి విడత రానివారు ఇబ్బంది పడవద్దని తదుపరి జాబితాలో వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా 900 మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు చేస్తున్న మలేరియా ర్యాలీని ప్రారంభించారు. సమస్యలు ఉంటే తనకు నేరుగా చెప్పాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, జిల్లా సీనియర్ నాయకులు ప్రసాద్ బాబు, కళ్యాణ్, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, కాళీ, మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

### మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు.



**గోవిందరావుపేట ప్రభాత వార్త.** శుక్రవారం పసరా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న, నేతాజీ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పస్తం శంకర్, రేణుక దంపతుల కుమార్తె అయినటువంటి పస్తం లలిత( 27) సంవత్సరాలు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ జడ్పిటిసి తుమ్మల హరిబాబు గురువారం నాడు వారి యొక్క కుటుంబాన్ని సందర్శించి పరామర్శించడం జరిగింది. ఆ తర్వాత కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులకు ఖర్చుల నిమిత్తం 3000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగాపసర గ్రామానికి చెందిన చల్ల పాండురంగ, లతా దంపతుల కుమార్తె చల్ల లేలినా( 17) సం" ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ కోర్స్ చదువుతున్నది. లెలీన అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొన మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు వారి కుటుంబాన్ని సందర్శించి తల్లిదండ్రులను అనారోగ్యానికి గురై నటువంటి విషయాన్ని తెలుసుకుని, లెలీన ఆరోగ్యం మెరుగుపడే విధంగా తన వంతు సాయి శక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లి అన్ని విధాల కుటుంబ సభ్యులకు తోడుగా ఉంటానని హరిబాబు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. బి ఆర్ ఎస్ రజతోత్సవ సమావేశాన్ని విజయవంతం చేయాలి. ఈనెల 27వ తేదీ ఆదివారం నాడు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎలకతుర్తి గ్రామంలో నిర్వహించే బిఆర్ఎస్ వేడుకలను విజయవంతం చేయవాలని, బాధ్యత పార్టీలోని అన్ని వర్గాల పైన ఉందని మండలంలో 18 గ్రామ పంచాయతీల నుండి అధిక సంఖ్యలో గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ అభిమానులు హాజరై రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తుమ్మల హరిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపసర బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్, బొమ్మ గాని శ్రీనివాస్ గౌడ్, ఏలిక ధనుంజయ, చారి, ధరావత్ పున్నమి చందర్, పసుల సమ్మయ్య, సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, జాలిపర్తి రామారావు, జగత్, ప్రకాశ్ రెడ్డి మహమ్మద్ ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ముసలమ్మ పెంటగొత్తెగూడెంలో తాగునీటి సౌకర్యం,,,!!

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 25** ప్రస్తుతం వేసవి ఎండల తీవ్రతపెరిగింది, ప్రజలు ఎండతీవ్రత వలన దాహంతో అలమటించ కుండా అదికారులు చర్యలు చేపడుతున్నారు ,ఈకారమంలో మండలంలోని బయ్యక్కపేట సమీపంలోని ముసలమ్మపెంట గొత్తెకోయ గూడెంలో తాగు నీటికోసం అల్లాడిపోతున్నారు, ఈవిషయం దృష్టికి రావడంతో పై అధికారుల ఆదేశాను సారం ఎంపీ ఓ శ్రీదర్ రావు ఆగూడెంను సందర్శించెను గ్రామస్తుల సాయంతో మినివాటర్ ప్లాంటును ఏర్పాటుచేయించడం జరిగిందని ఎంపి ఓ ప్రభాతవార్తకు తెలిపారు. ఆగూడెంలోని ప్రతీ కుటుంబానికి తాగునీటిసౌకర్యం కలిగిందన్నారు. ఎంపిడి ఓ కృషితో ఈపనులు చేయించినట్లు అధికారులు తెలిపారు, ఈవేసవిలో గొత్తెకోయ గిరిజనులు వాగులవద్దకు వెల్లవద్దని సూచించారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ నవీన్ సాయసాకారం, పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వర్ ఈతానీటి సౌకర్యం కల్పించగా ఎంపీ ఓ పరశీలించారు, అంతేకాకుండా తాగునీటికొరత ఏర్పడితె గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ తో గూడెంలో గుడిసె గుడిసెకు నీటిసరపరా చేయడం జరుగుతుందన్నారు. ఈవిషయం జిల్లా అధికారులకు తెలవడంతో అభినందించారు.



## రంగాపురంలో ముమ్మరంగా ఉపాదిపనులు,,,!!

*తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రీల్ 25*



ములుగుజిల్లాకు సరిహద్దు గ్రామం అయిన రంగాపురంలో ఉపాది పనులు ముమ్మరంగా చేస్తున్నారు. ఈ గ్రామపంచాయితీ పరిదిలోని కొత్తపెల్లి, ఎస్సీకాలనీ, ఎస్టీకాలనీ, ఏరియాలకు చెందిన అన్నివర్గాల ప్రజల, కోసం, చేపట్టిన ఉపాదిపనులు,, చెరువుల్లో పూడికతీస్తున్నారు .ఈ పూడిక వలన చెరువుల్లో కంకదకాలు తవ్వడం తొ వర్షంనీరు చెరువుల్లో నిల్వచేరుతుంది. అంతేకాకుండా ఈమట్టిని రైతులు పొలాల్లో పోసుకోవడం మూలంగా భూసారం పెరుగును. బలాన్నిచేకూర్చే కీటకాలు చేరుతాయి. వేసవిలో రైతులు భూములను దుక్కులు చేయగా గుల్లబారేందుకు ఎందగానో ఈకీటకాలు దోహద పడతాయని, వ్యవసాయ అధికారులు తెలిపారు. వందలాది మందికూలీలకు ప్రతీరోజు పనులు కలుగుతున్నాయి. ఈపనులు పదిహేను రోజులుగా చేస్తున్నారు. ఈపనులను ఎంపీ ఓ సందర్శించి పరశీలించి కూలీలను అడిగితెల్సుకున్నారు. అన్నివిదాలుగా బాగుండటం, కార్యదర్సి అద్వర్యం లొ చేస్తుండటం అభినంద నీ యమన్నారు. అంతేకాంకుండా పనుల వలనకూలీలు ఎంతగానో ఉపాదిపొందుతున్నట్లు కార్యదర్సి తెలిపారు. ఈవేసవిలొ ఎలాంటి ఉపాదిలేకపోవడం మూలంగా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈపనులు చేస్తున్నారు. చెరువుల్లొ పూడిక, మట్టిరోడ్లను పోయడం, పలురకాలపనులు చేపట్టారు. గ్రామాలలో ఏ ఇంటిని చూసినా ఉపాదిపనులకు వెల్లిపనులు ఎండతీవ్రత కాకముందే ఇండ్లకు చేరుకుంటున్నారు.




## మిషన్ భగీరథ పైపు లైన్ లీక్

### కలుషితమవుతున్న మంచినీళ్లు.
### పట్టింపు లేని అధికారులు.





**ఏటూరునాగారం రూరల్, ఏప్రిల్ 25, ప్రభాత వార్త :** మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ కావడంతో గత నెల రోజులుగా నీరు వృధాగా పోతుంది సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోక, చూసి చూడనట్లు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మరమత్తులు చేయండి మహాప్రభు అంటూ స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు మండల ఎంపీడీవో స్థాయి అధికారులకు ఆ గ్రామాల ప్రజలు మొం ొపెట్టు కున్నప్పటికీ తమ విజ్ఞప్తులను ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. వేసవి కాలం కావడంతో ఒకపక్క తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే మరోపక్క ఏటూరునాగారం కేంద్రంగా నీటిని వృధా చేస్తున్నారు. సమస్య తెలిసిన పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులపై చర్యలు తీసుకొని పైప్ లైన్ మరమ్మత్తులు చేపట్టి నీటిని వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన పసరా ఎస్సై

### : గిరిజనలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాం. ఎ. కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** శుక్రవారం మండలంలోని దేవుని గుట్ట గుత్తి కోయ గిరిజనులకు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై ఏ. కమలాకర్ నూతన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ. మాట్లాడుతూ, గిరిజనులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. గూడెం లోకి అనుమానా స్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, వారికి తగిన పారితోషకం అందిస్తామని పస్రా ఎస్సై ఏ. కమలాకర్ తెలిపారు

## కొవ్వొత్తులతో మహిళల ర్యాలీ.

### ఉగ్రవాదులపై బగ్గు మంటున్న పసర మహిళా సంఘాలు.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** దక్షిణ కాశ్మీర్లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తు, పసర 163 వ జాతీయ రహదారిపై చౌరస్తాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘాల వి ఓలు కాశ్మీర్లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. చనిపోయిన వారికి సంతాపం తెలిపారు. ఉగ్రవాదులు జరిపిన హత్య కండలో 28 మంది మరణించడాన్ని ఖండిస్తూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చౌరస్తాలో ఉగ్రవాదుల దాడులను ఖండించాలంటూ దేశ సమైక్యత సమగ్రతను కాపాడాలంటూ నినాదిస్తూ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

# భూభారతి చట్టంతో రైతులకు మేలు

**-అవగాహన సదస్సులో**

**ఎమ్మెల్యే మురళినాయక్**




*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన భూభారతి చట్టం–2025 రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం భూభారతి చట్టంపై స్థానిక ఏటిగడ్డతండా రైతువేధికలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో అమాయక పర్యాటకులు మరణించడంతో నిరసనగా మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం అంబేద్కర్ జయంతిరోజు అమలు చేయడం సుభసూచకం అన్నారు. రాష్ట్రంలో నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని అమలు చేయడం జరిగిందన్నారు. అందులో లోపాలు ఏమైనా ఉంటే సరిచేసుకొని జూన్ 2న రాష్ట్రమంతటా అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ పిసిసి అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేసిన పాదయాత్రలో రైతులు వారి భూసమస్యల గురించి అధికమొత్తంలో అర్జీలు రావడంతో నేను అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను రద్దుచేసి రైతులకు రాష్ట్రంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మేరకు భూభారతి చట్టాన్ని అమలు చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ధరణి పోర్టల్‌లో జమిందారు వ్యవస్థలను తీసుకొచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. కొత్త చట్టాన్ని అమలు చేయాలంటే అనేకమంది సలహాలు, సూచనలు తీసుకోవాలని, మేధావుల సలహాలు తీసుకొని రైతులకు ఇబ్బంది లేకుండా చేయాల్సింది పోయి గత ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలిగేలా ధరణి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ధరణి పోర్టల్‌లో రైతు తమ భూమి కాస్తులో ఉండి వ్యవసాయం చేసుకుంటూ ఉన్నా భూమి మాత్రం ఇతరుల పేర్లమీద ఉండడం దుర్మార్గమైన చర్య అన్నారు. తమ భూమి ఇతరుల పేర్లమీద ఉండడంతో ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలు భూమిలేనివారు లబ్ధిపొందడం గత ప్రభుత్వంలో ఎక్కువగా జరిగాయని మండిపడ్డారు. అయితే భూభారతిలో 2014ముందు ఎవరైతే తమ భూమిలో సేద్యం చేసుకుంటూ ఉన్నవారికి మరల సాదాబైనామా చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. గతంలో విఆర్‌ఏ, విఆర్‌వో వ్యవస్థను తీసివేయడంతో రైతుల సమస్యలను తెలుసుకునే నాధుడే కరువైయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. భూభారతిలో గ్రామపాలన అధికారిని నియమించి రైతుల సమస్యలను అక్కడే పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు.

**–జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి మాట్లాడుతూ..**ధరణి చట్టంలో సవరణలకు అవకాశాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి భూసమస్యలపై సమూలమైన మార్పు తీసుకొచ్చారన్నారు. భూసమస్యలుంటే క్షేత్రస్థాయిలో అధికారులు విచారించి మార్చుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తహశీల్దార్ స్థాయిలో కొన్ని సమస్యలు, ఆర్డివోస్థాయిలో కొన్ని సమస్యలు, కలెక్టర్‌స్థాయిలో కొన్ని సమస్యలు పరిష్కరించబడుతాయన్నారు. భూభారతిలో భూసమస్యలపై ఒక సమయం కేటాయించడం జరుగుతుందని ఆ సమయంలో చేయకపోతే అట్టి భూమి మ్యూటేషన్ అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు సత్వరమే అట్టి సమస్యను పరిష్కరించే వీలు ఉంటుందని అన్నారు. మా వద్దకు వచ్చే అర్జీల్లో 80శాతం రైతులు భూసమస్యలపైనే వస్తున్నారని వారు ఇచ్చే అర్జిలు తీసుకోవడమే తప్పా ధరణి పోర్టల్‌లో సమస్య పరిష్కరించలేకపోతున్నామని తెలిపారు. ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని భూభారతిలో భూసమస్యలన్నింటిని పరిష్కరించే వెసులుబాటు అధికారులకు కల్పించడం జరిగిందన్నారు. ఏది ఏమైనా రైతులకు భూభారతి చట్టం ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో ఆర్డివో కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ల్యాండ్ సర్వేయర్ నర్సింహామూర్తి, ఎడిఏ శ్రీనివాస్, తహశీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎవో తిరుపతిరెడ్డి, ఎంపిడివో, ఆర్.ఐ కృష్ణప్రసాద్, ఆయా గ్రామాల ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.


# అన్నా... జర్ర మర్చిపోకే..! మాకో ఇలు..!!

**- మీకిన్నీ... మాకిన్నీ..!!**

**- తమ తమవారికోసం లీడర్ల పైరవీలు**

**- కిటకిటలాడుతున్న నాయకుల ఇండ్లు**

*బచ్చన్నపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*
ఇందిరమ్మ ఇండ్ల పథకంకోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.... ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీంతో మరికొన్ని డబ్బులు కలిపి ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశగా ఉన్నారు. అటు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఇక్కడిదాకా బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్



నాయకుల ఇళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇండ్ల కోసం ఎదురుచూసేవారు కాంగ్రెస్ లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. అన్నా..జర్ర మనకో ఇల్లు మర్చిపోకే.. అంటూ ఎక్కడ కలిస్తే అక్కడ గుర్తు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. లీడర్లు కూడా ఆచితూచి మాట్లాడుతూ.. తమవారి కోసం పైరవీలు చేస్తున్నారనే సమాచారం.

**- కమిటీలు ఎలా..:**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే కమిటీల ఏర్పాటు పూర్తయ్యింది. కానీ.. అసలు సమస్య ఇక్కడే వచ్చింది. గ్రామాల విషయం పక్కనబెడితే.. మండల కేంద్రంలో ఈ కమిటీలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు కీలకంగా మారారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే చాలామంది కౌన్సిలర్లుగా ఉన్నారు. కొన్నిచోట్ల బీజేపీ వారు ఉన్నారు. కమిటీల్లో వారు ఉండటాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. వారిపై పైచేయి సాధించడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు

**– మీకిన్ని.. మాకిన్ని..!!**

కొన్ని చోట్ల బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. అలాంటి చోట కాంగ్రెస్, బీఆర్ఎస్ లీడర్లు కాంప్రమైజ్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. తాను మాజీ ప్రజాప్రతినిధి కాబట్టి.. తమ అనుచరులకు కొన్ని, అధికారం మీది కాబట్టి మీకు కొన్ని అని ఇండ్లను పంచుకున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. తొలి దశలో తక్కువ ఇండ్లు వస్తున్నాయి. లబ్ధిదారులు ఎక్కువమంది ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ఇండ్ల కోసం నాయకుల చుట్టూ తిరుగుతుండడం విశేషం.

# పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*
జమ్మూకాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయమని పోచన్నపేట గ్రామానికి చెందిన ముస్లింలు పేర్కొన్నారు. ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యకు నిరసనగా పోచన్నపేట ముస్లింల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నమజ్ మాజీద్ వద్ద నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎండి షకిల్, ఎండి.ఫిరోజ్, ఎండి అస్లాం, ముక్తుర్ పాషా, మొజీ షేఫి, ముస్తాఫా, మీరాజ్, సిరాజ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఎంపిక వేగవంతం కావాలి

**- అర్హులను మాత్రమే గుర్తించండి**

**- వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. జనగామ నియోజకవర్గంకు సంబందించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన మీద స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరామ్, హోసింగ్ పిడి మాతృనాయక్, డిఈ, ఏఈ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓలు, పిఆర్ ఏఈ, మండల వ్యవసాయ అధికారు లతో శుక్రవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో జరుగుతున్న లబ్ధిదారుల ఎంపిక పరిశీలన గురించి జనగామ నియోజకవర్గ పరిధిలోని మండలాల వారీగా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు ఎంత మందిని వెరిఫికేషన్ చేసారు, ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తున్నారా లేదా అని అడిగారు.పూర్తి పారదర్శకంగా పరిశీలన జరగాలని, ఈ నెల29లోగ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, మే 2న గ్రామపంచాయతీ లో అర్హుల జాబితాని ప్రదర్శించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వెరిఫికేషన్ టీంలో ఉన్న ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి, పంచాయతీరాజ్ ఎఈ, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ డిఈ, ఎఈ, తదితరులు సమన్వయంగా పనిచేసి ప్రభుత్వ ఆదేశాలు, నియమ నిబంధనల మేరకు అర్హులైన లబ్ధిదారులను మాత్రమే గుర్తించాలని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థులు సమ్మర్‌క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

*రఘునాథపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



పూర్వవిద్యార్థుల కార్పస్ ఫండ్ ఏర్పాటైన ఉచిత సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని ఎంపీపీ స్ జెడ్పీహెచ్ఎస్ లో 3,4,5తరగతుల విద్యార్థులకు డ్రాయింగ్ దేశభక్తి కి సంబంధించిన అంశాలు అదేవిదంగా 6నుంచి 10వ తరగతికి స్పోకెన్ ఇంగ్లీష్ పూర్వ విద్యార్థుల కార్పస్ ఫండ్ ద్వారా ఉచిత సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈసమ్మర్ క్యాంపు వ్యూహకర్త నరసింహరాజు గూగుల్ మీట్ ద్వారా విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్‌స్నాక్స్ అందించారు. హెచ్ఎం ఆలేటి యాదవరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.రవీందర్ ఉపాధ్యాయులు ఎస్. శ్రీనివాసులు, ఎస్.నర్సయ్య, పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సిద్దేశ

*రఘునాథపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పర్శ సిద్దేశ్ నియమిస్తూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ఉన్నమండలంలోని ఖిలాషాపూర్ కు చెందిన గాదె రమేష్ గుండెపోటుతో మృతి చెందగా, ఆయన స్థానంలో సిద్దేశ్ ను నియమించారు. ఈ సందర్భంగా సిద్దేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాద్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తో పాటు మండలంలోని కాంగ్రెస్ నాయకులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

**టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య**

**అంబేద్కర్ గారి పట్ల మొసలి కన్నీరు కార్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ.**

**మాజీ మంత్రి విజయరామారావు**

**అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ**

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్ అధ్యక్షతన సుస్మిత గార్డెన్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సు (సెమినార్) లో ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ శ్రీ మల్కా కొమరయ్య, మాజీ మంత్రివర్యులు గుండె విజయ రామారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ తదితరులు హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అంబేద్కర్ గారు కలలు



కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని, భారతదేశానికి రాజ్యాంగం అందించినవారు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు. సమాజంలో సమన్యాయం ఉండాలి సమాన హక్కులు సర్వ సమాజానికి చెందాలి ఆలోచనతో రాజ్యాంగాన్ని రాయడం జరిగినది. ఇప్పుడు కూడా ఆగ్రవర్ణాల పెద్దరికంలో సమాజం మెలుగుతున్నది.ప్రతి వర్గానికి ప్రతి వ్యక్తికి సమాన హక్కులు వచ్చేవరకు పోరాడడమే అంబేద్కర్ గారి ఆశయం అంబేద్కర్ అంటే జయంతికి వర్ధంతికి దండలు వేయడం కాదు ప్రతిరోజు అంబేద్కర్ ఆశయాల కోసం పోరాటం చేయాలి.., అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం పోరాడాలి అని పిలుపు ఇవ్వడం జరిగినదని అన్నారు. అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి గారికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము గార్లను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది. అంబేద్కర్ గారు కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఇన్చార్జి రామిండ్ల బాబురావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, టి అంబేద్కర్, వర్ధన్నపేట వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు బిజెపి జిల్లా పదాధికారులు, మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# సభలు సమావేశాలతో రాష్ట్రం అభివృద్ధి చెందదు

**కుడూ గుడ్డా. నివాసం. కల్పించడమే..**

**కాంగ్రెస్ పార్టీ ఎజెండా**

**దళితులను అన్ని విధాలుగా మోసంచేసిన పార్టీ టిఆర్ఎస్ చరిత్రలో నిలిచిపోతుంది**

**ప్రజానీకం టి ఆర్ ఎస్ పార్టీని ఎప్పుడో మర్చిపోయారు**

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి)**

*ప్రభాత వార్త ఎల్క తుర్తి*

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితుడే అని మోసం చేసి హామీ ఇచ్చి దళితులపై సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల లో జరిగిన ఘటన ఇంకా దళితులు మర్చిపోలేదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ (బక్కి) శుక్రవారం రోజున సమావేశంలో అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్థిక లావాదేవీలతో ఉన్న రాష్ట్ర బడ్జెట్ ను తన కుటుంబానికి అక్రమంగా రాష్ట్ర సంపాదన దోచి పెట్టారని అన్నారు కెసిఆర్ దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడెకరాలు దళిత బంధు అంటూ తడిగుడ్డ లో కత్తి పెట్టి కోసినట్లుగా దళితుల పట్ల వ్యవహరించారని మండిపడ్డారు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పరిపాలనలో దళితులకు అవమానాలు జరిగాయి తప్ప ఎలాంటి న్యాయము జరగలేదని పేర్కొన్నారు కెసిఆర్ ఇంకా 100 భారీ బహిరంగ సభలు పెట్టిన 10 ఏండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండబోతుందని ఇందులో న్యాయ నిర్ణేతలు ప్రజలేనని ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తుందో ప్రజలకే తెలుసు అని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లడం కోసం



మైకులు పెట్టి మొత్తుకున్న కూడా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇక నమ్మే పరిస్థితులు లేరని ఎద్దేవా చేశారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు, రైతు రుణమాఫీ, ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్,రైతు భరోసా, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ గురుకుల విద్యార్థులకు 40 శాతం డైట్ అండ్ కస్మోటిక్స్ చార్జీల పెంపు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే బిఆర్ఎస్ మాత్రం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించడం ఇష్టం లేక జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రతిపక్ష హోదా ఇచ్చి ప్రజల వైపున కొట్లాడమంటే నెలనెల ఎమ్మెల్యే జీతం తీసుకుంటూ ఫామ్ హౌస్ లో పడుకోవడము ఒక్క కేసీఆర్ కె చెల్లుతుందని ఆయన ఎద్దేవా చేశారు కెసిఆర్ అసెంబ్లీ కచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని శ్రీకాంత్ ఈ సందర్భంగా అన్నారు.

# భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి

*భీమదేవరపల్లి ఏప్రిల్ 25:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న భూభారత్ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్ కోరారు. శుక్రవారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూమిపై హక్కులు భద్రత కల్పించడం జరుగుతుందని అన్నారు. భూమిపై సంపూర్ణ హక్కుతో రుణాలు పొందడం చట్టపరమైన ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమం కోసమే



పాటుపడుతుందని భవిష్యత్ తరాలకు భద్రమైన భూమి అందించాలని దృష్టితో భూభారతి వద్ద చట్టాలను తీసుకొచ్చిందని గుర్తు చేశారు.

వరంగల్ వార్త

# బిఆర్ఎస్ రజతోత్సవ సభలో దళితున్ని ముఖ్యమంత్రిగా ప్రకటించాలి

**హనుమకొండ జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు అంబాల ఆనంద్**

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయలేదు ఇప్పటికైనా దళితులపై చిత్తశుద్ధి ఉంటే రజతోత్సవ సభలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇవ్వాలన్నారు. అదేవిధంగా సభ వేదికకు అతి దగ్గరలో ఉన్న మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గౌరవ సూచకంగా పూలమాలవేసి సభ వేదికకు చేరుకో వాలన్నారు దళితుని ఇంట్లో భోజనం చేసి దళితుల పట్ల ఉన్న ప్రేమను తెలియజేయగలరని ఈ సందర్భంగా అంబాల ఆనంద్ కేసీఆర్ కు సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా డిమాండ్ చేశారు....

# రజతోత్సవ సభకు తరలి రావాలి: మాజీ ఎంపీటీసీ అప్పని పద్మ

*భీమదేవరపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త:*



ఎలుకతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజితోత్సవ సభకు భారీగా తరలి రావాలని మాజీ ఎంపీటీసీ అప్పని పద్మ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ కష్టాల నుండి విముక్తి కలిగించేందుకు మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని పువ్వెత్తున ఎగిరేసిన కెసిఆర్ తెలంగాణకు పెద్ద దిక్కయ్యారు. 14 సంవత్సరాలు ఉద్యమ పార్టీగా ఉండి 10 సంవత్సరాలు అధికార పార్టీ గా తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు కెసిఆర్ కృషి చేశారని గుర్తు చేశారు. ఏల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభకు మహిళలు స్వచ్ఛందంగా తరలిరావడానికి సిద్ధం అవ్వడం అభినందనీయమని అన్నారు. ప్రతి తెలంగాణ ఇంటికి ఆడ బిడ్డ పెళ్లికి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ద్వారాఆర్థిక సహాయం చేసి పెద్దన్నగా, వృద్ధులకు ఆసరా పెన్షన్ పెంచి పెద్ద కొడుగ్గా, రైతన్నకు రైతుబంధుతో పెద్దదిక్కై వ్యవసాయ అభివృద్ధి కోసం అపద్బాంధవుడిగా కెసిఆర్ అయ్యారని కొనియాడారు. రజితోత్సవ సభ విజయవంతం కావడం కోసం మహిళలు వృద్ధులు యువతులు యువకులు భారీగా తరలిరావాలని కోరారు

# 8వ మహాసభ విజయవంతం చేయండి: సిపిఐ

*భీమిదేవరపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త:*

సిపిఐ 8వ మండల మహాసభ విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఐ నాయకులు ఎనిమిదవ మహాసభ కరపత్రం విడుదల చేసిన అనంతరం సిపిఐ నాయకులు భూ పోరాటంలో పాల్గొన్న అర్హులైన పేదలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లకు పథకం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆరు పథకాలు వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మంచాల రమాదేవి సిపిఐ సభ్యులు కొంగల రామచంద్ర రెడ్డి హాజర రమేష్ సన్నీల రవి కృష్ణారెడ్డి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



జనగామ వార్త

# ధాన్యం కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆర్డీఓ లు ,పిడి.డిఆర్డీఓ, డిఎమ్ సివిల్ సప్లై, డిసిఎస్ ఓ,డిసిఒ, తహసీల్దార్లు, వ్యవసాయ, మార్కెటింగ్, డిపిఎమ్, ఏపిఎం తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో శుక్రవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. జిల్లా లో ఏర్పాటు చేసిన ప్రతీ కేంద్రాన్ని సమీక్షిస్తు ఏ కేంద్రానికి ఎంతధాన్యం వచ్చింది, ఇప్పటివరకు తేమశాతం వచ్చి కొనుగోలు అయిన ధాన్యం వివరాలను, నమోదు చేసిన ఓపీఎంఎస్ వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమశాతం



రాగానే ధాన్యం కొనుగోలు చేసి ఓపీఎంఎస్ లో వివరాలను నమోదుచేసి ట్యాగ్ చేసిన మిల్లుకు తరలించాలన్నారు.తేమశాతం వచ్చిన కూడా ధాన్యం కొనుగోలు చేయకపోయినా కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయకపోయినా చర్యలు తప్పవన్నారు.అలాగే కొనుగోలు ప్రక్రియ కు సంబందించిన ప్రతీ రిజిస్టర్‌లను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ ఉండాలని... ప్రతీ రోజు అన్ని కేంద్రాలలో రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా.. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అకాలవర్షాల నేపథ్యంలో తడవకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు.తేమశాతం వచ్చినా కొనుగోలు జరగకపోతే సంబంధిత కేంద్ర నిర్వాహకులపై తప్పకుండ చర్యలు తీసుకుంటామన్నారు.గత సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగిందని... ఈసారి కూడా ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా జరగాలని కలెక్టర్ తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

జనగామ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, చైర్మన్, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ బి. ప్రతిమ ని శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా జడ్జి ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ప్రతిమకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## జిల్లాలో స్టేట్ టాస్క్‌ఫోర్సు బృందం పర్యటన

జనగామ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ బోర్డు సెక్రటరీ ప్రేమ్ కుమార్, హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అహ్మద్ నేతృత్వంలోని స్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందం శుక్రవారం జనగామ జిల్లాలోని జనరల్ ఆసుపత్రి, కేంద్రీయ ఔషధ స్టోర్స్, యుపీహెచ్‌సీ జనగామ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగాలఘనపూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘునాథపల్లిలను సందర్శించి భౌతికంగా ఉన్న మందుల స్టాక్‌ను ఇ-ఔషధి ఆన్లైన్ పోర్టల్‌లో ఉన్న స్టాక్‌తో పోల్చి చూశారు. ఈసందర్భంగా రిజిస్టర్ లు, రికార్డ్‌లను తనిఖీ చేసి వాటిని ఎప్పటికప్పుడు నమోదు చేయవలెనని సూచించారు. ఆరోగ్యకేంద్రాలలో మందులకొరత లేకుండా మందులను ఇండెంట్ పెట్టుకొని ఎప్పటికప్పుడు తెప్పించుకొని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ బృంద పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.మల్లిఖార్జున్ రావు, జనగామ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలు

### - చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్

జనగామ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ తరగతులు నిర్వహిస్తున్న పలు పాఠశాలలను ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం బై కాట్ చేసినట్లు ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామలోని పలు ప్రైవేట్ పాఠశాలలు వేసవికాలం సెలవులు ఇవ్వకుండానే అకాడమిక్ ఇయర్ మొదలుకాకుండానే విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు అమ్మి పదవ తరగతి తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాలలు వారి యొక్క పాఠశాలల సొంత స్వలాభాల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థులకు ఎండలో కూడా తరగతుల నిర్వహించి ఇబ్బందికి గురిచేస్తున్నారని అన్నారు. వెంటనే ఈవిషయమై డీఈఓ స్పందించి ఇలాంటి పాఠశాలలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో తరగతులను నిర్వహిస్తే ఊరుకోమని హెచ్చరించారు. దేశగాని సాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివార్ల మహేందర్, వట్టిపల్లి గణేష్, రాజు, సాగర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులు, పశువుల అక్రమ రవాణా పట్టివేత

జనగామ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్క్ రోడ్, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో అక్రమంగా పశువధశాలకు తరలిస్తున్న గోవులు, ఎద్దుల వాహనాలను విశ్వహిందూ పరిషత్ గోరక్షా కార్యకర్తలు నిలిపివేసారు. మూడు టాటాఏస్ లలో 17 పశువులను, డీసీఎమ్ లో 10పశువులను మొత్తం 27 పశువులను తరలిస్తుండగా వాహనాలను నిలిపివేసి స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించి వాహనాలను, పశువులను పోలీస్ సిబ్బందికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో మోహనకృష్ణ భార్గవ పాల్గొని గోవులను, పశువులను అక్రమంగా తరలించడం, వధించడం చట్టరీత్యా నేరమని, నిమిషాల వ్యవధిలో వందలాది గోవులు సిద్దిపేట్ రహదారిలో తరలిస్తున్నారని, గోవులు హిందువులకు ఆరాధ్య దైవమని, ఎద్దులు నంది స్వరూపంగా ఆరాధిస్తారని, గోవుల సంరక్షణ హిందువులందరి బాధ్యత అని తెలిపారు. హిందువులు చైతన్యమై ఎదురు తిరిగి క్రయ విక్రయాలు ఆపితే గాని గోవంశాన్ని కాపాడుకోలేకమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరక్షా ప్రముఖ్ పసునూరి సందీప్, చిక్కుడు నగేష్, టి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

బచ్చన్నపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

రాష్ట్రంలో ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన సర్వే మండలంలో క్షేత్రస్థాయిలో మూడు టీంలుగా ఏర్పాటు చేసి ముగ్గురిని పరిశీలన అధికారులను నియమించారని ఎంపిడీవో మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుని చేపట్టిన సర్వే మండలంలో క్షేత్రస్థాయిలో ముడూ పరిశీలన అధికారులను నియమించగా ముదు క్లస్టర్‌గా విభజించి గ్రామాల వారిగా క్లస్టర్ వెరిఫికేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ఆలింపూర్, బచ్చన్నపేట, బండానాగారం, బసిరెడ్డిపల్లి, చిన్నరామచర్ల, దబ్బగుంటపల్లి గ్రామాలకు పరిశీలన అధికారిగా ఎంపిడీవో మల్లికార్జున్, గంగాపూర్, ఇటుకాలపల్లి, కట్కూర్, కేసిరెడ్డి రెడ్డిపల్లి, కొడవటూరు, కొన్నె, లక్ష్మీపూర్, లింగంపల్లి గ్రామాలకు పరిశీలన అధికారిగా వ్యవసాయశాఖ మండలఅధికారి విద్యాకర్ రెడ్డి, మనసానపల్లి, నాగిరెడ్డిపల్లి, నక్కవాణిగుడెం, నారాయణపూరం, పడమటికేశ్వపూర్, పోచన్నపేట, రామచంద్రపురం, తమ్మడిపల్లి, వీఎస్ఆర్‌నగర్ గ్రామలకు పరిశీలన అధికారిగా పిఆర్ ఏఈ రంజిత్ నియమితులయ్యారు. పలు గ్రామమాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఆధికారులు వచ్చిన జాబితా ప్రకారం ఈనెల 30లోగా పరిశీలన పూర్తిచేసి నివేదిక అందించాలని కోరారు.



## మృతుని కుటుంబానికి పరామర్శలు

నర్మెట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



మాజీ సర్పంచ్, మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె మోహన్ రెడ్డి(75) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. కాగా గుంటూరు పల్లెలో శుక్రవారం సాంప్రదాయాలు ప్రకారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి వేర్వేరుగా మోహన్‌రెడ్డి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగ్ రావు, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, మండల కన్వీనర్ నీరటి సుధాకర్, తాజా మాజీలు ఎంపీపీ తేజావత్ గోవర్దన్, మాజీ జెడ్పిటిసి మాలోత్ శ్రీను, మాజీ జెడ్పి కోఆప్షన్ ఎండిగౌస్, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మీ, సీనియర్ నాయకులు గొల్లపల్లి కుమారస్వామి, చెవుల పరుశురాములు, భైరగోని అంజయ్య, బాల్ సింగ్, గొల్లపల్లి బాలచందర్, పులి రేణుక తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి

నర్మెట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని డిఆర్డిఒ ఎన్.వసంత తెలిపారు. మండలంలోని బొమ్మకూరు, హనుమంతపురం, గండిరామారంలలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సందర్శించిన ఆమె రైతులకు నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. ధాన్యంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని దళారులకు విక్రయించవద్దని, కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని తెలిపారు. ఆమె వెంట సీసీలు బత్తిని యాదగిరి, నిమ్మ కవిత, గద్దల కనకరాజు, సంఘాల సభ్యులు రైతులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో వైఫల్యం చెందిన కేంద్ర రక్షణ శాఖ

నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో కేంద్ర రక్షణ శాఖ వైఫల్యం చెందిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. శుక్రవారం ఉదయం ఏడు గంటలకు నర్సంపేట అంగడి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల చేతుల్లో మరణించిన 26మంది అమరులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ పహల్గాం పర్యాటన ప్రాంతంలో పాకిస్తాన్ టెర్రరిస్టులు ప్రవేశించి అక్కడికి వచ్చినటువంటి పర్యాటకులను కాల్చి చంపడం అత్యంత ఘోరమైన చర్యగా కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను ఎప్పటికప్పుడు ఎండగట్టే విధంగా కేంద్ర రక్షణ శాఖ చర్యలు చేపట్టాలేకపోవడం వల్ల ఇంటలిజెంట్ వర్గాలు నిఘా వ్యవస్థను సమర్థతంతంగా చేపట్టకపోవడం వల్ల ఇలాంటి చర్యలు జరుగుతున్నాయని ఇప్పటికైనా పాకిస్తాన్ కుట్రలను భగ్నం చేస్తూ తీవ్రవాద కార్యకలాపాలను నిర్వీర్యం చేస్తూ దేశ




సమైక్యతకు ముప్పు వాటిల్లకుండా లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవడంలో భారత పాలక ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ చర్యలకు సరైన సమాధానం చెప్పే విధంగా సైనిక చర్యలు ఉండాలని ఉగ్రవాదుల చేతిలో మరణించిన కుటుంబాలకు 50లక్షల రూపాయాల ఎక్స్గ్రేషియా ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోని ఎప్పటికీ అండగా ఉండే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపెల్లి మునీశ్వర్, అక్కపెల్లి రమేష్, మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, జిల్లా నాయకులు మియాపురం గోవర్ధన్, అయిత యాకయ్య, గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, బాధరబోయిన యాదగిరి, సాంబరాజు, కమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**ముత్తోజిపేటలో...:** నర్సంపేట మండలం ముత్తోజీపేట గ్రామంలోని మజీద్ కమిటీ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై దాడిలో అరమరులైన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.చాంద్‌పాషా, ఎండి రఫీ, మజీద్ కమిటీ సదర్ సాబ్ ఎండి మున్వర్, ఉపసదర్ ఎండి యాకుబ్ పాషా, క్యాషియర్ ఎండి రహీం, ఎండి అంకూష్ మౌలి సాబ్, ఎండి, మహబూబ్ పాషా, ఎండి అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.




## బీమ్లాతండాలో ఇండ్ల సర్వే

నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం గుంటూరుపల్లె బీమ్లాతండాలోని ఇండ్ల సర్వేలలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షులు బండారుపల్లి హనుమంతరావు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు శరత్, కమిటీ సభ్యులు కోనూరి శ్రీనివాస్, చుందు అనంతమ్మ, నర్సంపేట ఎంపి ఓ రామ్మోహన్, పంచాయతీ సెక్రటరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

**-ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో వారి ఆశయసిద్ధికై దోపిడి వర్గ నిర్మూలన కోసం,ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. శుక్రవారం నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను గ్రామ పార్టీ కార్యదర్శి అనుమల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అమరవీరుల స్మారకార్థం నిర్మించిన స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు కామ్రేడ్ ఓంకార్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించబడ్డాయని ప్రజా పోరాటాలను చూసి ఓర్వలేని దోపిడి వర్గ పాలకులు ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి ఆణిముత్యాలు లాంటి నాయకులను హత్య చేశారని,వారు భౌతికంగా దూరమైనా వారి ఆశయాలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. వారి త్యాగాలు వృధా కావన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు తీవ్రంగా పెరిగిపోయాయని ఎన్నో ఆశలు,ఆకాంక్షలతో ప్రజలు కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. సభలో ప్రముఖ కవి,గాయకులు యోచన కళాబృందం,ఐక్య ప్రజానాట్యమండలి కళాబృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, ప్రముఖ కవి గాయకులు,యోచన,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ఎన్‌రెడ్డి హంసరెడ్డి, మంద రవి, కన్న వెంకన్న, మాస్ సావిత్రి, గడ్డం నాగార్జున, ఎండి రాజా సాహెబ్, కొత్తకొండ రాజమౌళి, కనకం సంధ్య, కేశెట్టి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను జడ్జిసీఈవో పరిశీలన

దుగ్గొండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరం లాంటిదని జడ్పీసీఈవో రామ్‌రెడ్డి అన్నారు. మండల ంలోని చంద్రయ్యపల్లి, దుగ్గిండిలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జడ్జీసీఈవో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు అందేవిధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డా.లెక్కల అరుందతి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**-సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**

నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసి ప్రజాసమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, పట్టణంలో నీటి ఎద్దడి నివారించాలని పేదలు గుడిసెలు వేసుకున్న కాలనీలో మౌళిక సవతులు కల్పించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, ఎండి ఫరిదా, వజ్జంతి విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న, గణిపాక విలియం కేరి, దాసరి నరేష్, లక్క రాజు, మొలుగూరి రాజు, యాకయ్య, ఐటిపాముల వెంకన్న, ఎల్లయ్య, నర్సింహా రాములు, తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

ఖానాపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కాశ్మీర్ పహల్గంలో జరిగిన మరణకాండకు కారణమైన ఉదగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఖానాపురం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. నమాజ్ తర్వాత ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మహమ్మద్ ఖాజాపాషా, ఉపాధ్యక్షులు మహమ్మద్ యాకుబ్‌పాషా, సభ్యులు మహమ్మద్ అంకుశ్‌షేక్, జానీమియా, మహ్మద్ ఉస్మాన్, డా.గులాంబాబు, యూసఫ్‌అలీ, ఎండి. ఇస్మాయిల్, షేక్ మునీర్‌సెల్ పాయింట్ ఎండి రఫిక్, ఎండి. మహ్మద్ ఎండి. ఉస్మాన్, ఆటో మెబైల్ ఇబ్రహీం, జలీల్, ఎండి.సాధిక్, ఎండి. హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఖానాపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను, ఈగలు, కీటకాలను, సూక్ష్మ జీవులను వీటి ద్వారా వచ్చే జబ్బులను సైతం అదుపులో ఉంచుకోవచ్చని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పలు సూచనలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దోమల వల్ల ముఖ్యంగా మలేరియా ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు వ్యాదులు, వస్తాయనీ, నీరు నిల్వకుండా పరిసరాలు పరివృభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు కీటికీలను మెష్‌లు ఏర్పాటు చేసుకోవాలని సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ దామోదర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి రజిత, వైద్య సిబ్బంది గొడిశాల భాస్కర్, జ్యోతి, భార్గవి, ప్రతిభ బుదరావుపేట అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన పిసిసి సభ్యులు

నెక్కొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



నెక్కొండ మండలం రామన్నకుంటతండ గ్రామ పరిధిలోని రేసులబోడు తండాకు చెందిన ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు భూక్య శరత్–స్వరూప వివాహనాకి పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:* భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు



సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అంతకు ముందు పలువురు అధికారులు , నాయకులు ఎమ్మెల్యే కు శాలువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్ర దాడి పిరికి పంథ చర్య

### ఘటనను ఖండించిన తెలంగాణ సామాజిక రచయితల సంఘం

*రేగొండ ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*





జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో నిరాయుధ యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడిని తెలంగాణ సామాజిక రచయితల సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఉందని సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి జిల్లా అధ్య క్షులు మాసు రమేష్ ప్రధాన కార్యదర్శి వెంగళ రణధీర్ లు అన్నారుపహల్గామ్‌లో జరిగిన ఈ ఉగ్రదాడి కేవలం అఘాయిత్యమైన హత్య కాదు, ఇది మన దేశ ఆత్మపై జరిగిన దాడి అని మతాన్ని ఆధారంగా చేసుకొని అమాయకులపై ఉగ్రవాదులు చేసిన దాడి మానవ సమాజాన్ని తలదించేలా చేసిందని ఈ చర్యలు కాశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్రలో భాగం అని అన్నారు తమ సంఘం ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆర్టికల్ 370 రద్దుతో పాటు కాశ్మీర్‌ను అభివృద్ధి మార్గంలోకి తీసుకువచ్చే యత్నాలు వేగంగా జరుగుతున్నాయని పాక్ శత్రువులు ఉగ్రదాడులకు పాల్పడుతున్నారని ఇలాంటి దాడులు దేశ ప్రజల మనోధైర్యాన్ని కుదింపజేయలేవు. అని భారతీయులు శాంతి, ఐక్యత, భద్రతకు ప్రాధాన్యత ఇస్తారని భద్రతా దళాలు, సైనిక బలగాలు కాశ్మీర్‌లో గట్టి నిఘా పెట్టి, ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకుని కఠినంగా శిక్షి ంచేందుకు కృషి చేస్తున్నాయని దేశ ప్రజలు వీర సైనికులకు అండగా నిలుస్తున్నారు అని మరణించిన పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మోనం పాటించి నట్లు వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఉన్నట్లు సతీష్ రెడ్డి రమేష్ రణధీర్ లు అన్నారు ప్రపంచవ్యాప్తంగా భారతదేశం తలెత్తుకునేలా చేస్తున్న విదేశాంగ విధానం వల్లే, అంతర్జాతీయంగా కూడా ఈ ఉగ్రదాడికి వ్యతిరేకంగా మద్దతు లభిస్తోందని ఉగ్రవాదం అంతర్జాతీయ సమస్యగా భావించి, దేశమంతా దీన్ని నిరసించాలి అని వారు అన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవార్డులు

*భూపాలపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

ప్రపంచ మలేరియా దినోత్స వం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మునిసిపల్ కార్యాలయం లో జరిగిన ప్రపంచ మలేరియా దినోత్స వ కార్యక్రమం లోమలేరియా వ్యాధి పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించిన, ప్రజల్లో వ్యాది పట్ల అవగాహనా కలిపించి ఉత్తమ సేవలు అందించినందులకు జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు అధికారులు, సిబ్బది కి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్షి ్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా పంచాయతీ ఆఫీసర్ నారాయణ రావు, మునిసిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ చేతుల మీదుగా నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బాండ్ డిసిసెస్ కంట్రోల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, డాక్టర్ రఘురామ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్స్ రమేష్ కుమార్ , అలీమ్,డి డి యం ప్రభాకర్,యల్టీ శ్రీనివాస్, రజిత, డి ఈ ఓ మహేష్,హెల్త్ సూపర్ వవై స్సర్స్ మాషుక్ అలీ, శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్, పరమేశ్వర్, శ్యామ్ ప్రసాద్, గోపి కృష్ణ, సతీష్, వెంకట సుదీర్, అడప రాజరమణ య్యా, సత్య నారాయణ, రాజు, సమ్మయ్యా, కృష్ణారెడ్డి, వేణు, రామారావు, ప్రేమ్ కుమార్, రవీందర్, వేణుగోపాల్ రెడ్డి, బిక్ష పతి, దేవేందర్, రవీందర్, హెమ్ సింగ్, సదర్ లాల్, ఏ ఎన్ యం పుష్ప, ఆశ మానస లకు అవార్డు, ప్రశంస పత్రం అందజేశారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీ ఎన్నిక హర్షనీయం

### రంగయ్య పల్లి కార్యదర్శిని సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర

*రేగొండ ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధిలో కార్యదర్శుల కృషి ఎంతో కీలకమని అందువల్లే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నుకోబడుతున్నాయని అందులో రంగయ్య పల్లె గ్రామం ఉత్తమ గ్రామ పంచాయతీ గా ఎన్నిక కావడం హర్షనీయమనీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రేగొండ మండలం లో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రంగయ్య పల్లి గ్రామంలోని హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆలయం ప్రక్కనే గ్రామ పంచాయతీ భవనం ఉండటం అక్కడే పంచాయతీ కార్యదర్శి జీవిత ఉండటం చూసి ఆమె నీ పిలిచి రంగయ్య పల్లి గ్రామం దేశ ములో ఉత్తమ పంచాయతీ గా ఎన్నిక అయ్యింది కదా అని అడిగారు. వెంటనే నాయకులతో శాలువా తెప్పించి పంచాయతీ కార్యదర్శి జీవిత నీ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శిల కృషి మరువ లేనిదని ప్రతి కార్యదర్శి తమ సొంత గ్రామంగా భావించి అభివృద్ధి లో పోటీ పడి పనులు చేయాలన్నారు. భూపాలపల్లి జిల్లా కు ఉత్తమ జిల్లా అవార్డు తీసుకురావాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు,రేగొండ మండల మాజీ ఎంపీపీ పున్నం లక్షి ్మ రవి,భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్యా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్స య్యా, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుబొజ్జం రవి, నాయకులు నూనె మురళీధర్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గుర్రాల వెంకటరెడ్డి , గౌరవ అధ్యక్షులు బండి నిరంజన్, గుర్రాల శ్రీనివాసరెడ్డి, బండి శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, నూనె రాజ్ కుమార్, బండి శోభన్ బాబు, కాంతాల ఆగ రెడ్డి,బలుగూరు లక్షీ ్మ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మలేరియాపై అవగాహన ర్యాలీ

*గణపురం ఏప్రిల్ 25 ప్రభాతవార్త*




మలేరియా దినోత్స వాన్ని పురస్కరించుకొని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొదట ఆసుపత్రిలో మలేరియా పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మలేరియా బారిన పడిన సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలను వైద్యాధికారిణి అనూష వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సాయి సుచరిత సూపర్వైజర్ రాజేశ్వరి స్టాఫ్ నర్సు లు సరిత సుప్రియ ల్యాబ్ టెక్నీషియన్ రజిత హెల్త్ అసిస్టెంట్ వేణు ఏఎన్ఎంలు వినోద జ్యోతి శ్రీలత సుజాత రజిత లతోపాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

*భూపాలపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18 సంవత్స రాలు లోపు వయసు కలిగిన పిల్లలకి ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ తేదీ 29 ఏప్రిల్ 2025 మంగళవారం రోజున సాయంత్రం 5 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభిస్తున్నమని ఏరియా అధికార ప్రతినిధి కె మారుతి తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు మరియు పట్టణ విద్యార్థిని విద్యార్థులు 18 సంవత్స రాలు లోపు వయసు కల్గి ఆసక్తి కలిగిన వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ దగ్గర పేర్లు తేది :28.04.2025 సాయంత్రం 5 గంటల లోగా నమోదు చేయించుకోగలరు. ఈ క్యాంప్ లో ఫుట్ బాల్ 25మంది , వాలీబాల్ 20మంది, బాస్కెట్ బాల్ 20మంది , అథ్లెటిక్స్ 20మంది నిపుణులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఉదయం, సాయంత్రం నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపును ఆసక్తి కలిగిన 18 సంవత్స రాల లోపు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జీఎం కార్యాలయం ముందు టీబీజీకేఎస్ ధర్నా

*భూపాలపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



భూపాలపల్లిలోనీ జీఎం ఆఫీస్ ముందు శుక్రవారం సాయంత్రం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణిలో ఉన్న సమస్యల మీద సెంట్రల్ కమిటీ ఆదేశాలతో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్యా, సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నల్లవెల్లి సదానందం, సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ రత్నం అవినాష్, సెంట్రల్ కమిటీ ఆర్గనైజర్ సెక్రెటరీ దేవరకొండ మధు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సి ల్ మెంబర్, కేటీకే వన్ ఇంక్లైన్ పిట్ సెక్రెటరీ అన్నాడి మల్లారెడ్డి, బ్రాంచ్ నాయకులు బాసనపల్లి కుమారస్వామి, 5 ఇంక్లైన్ సెక్రెటరీ నరేష్ నేత ,6 ఇంక్లైన్ పిట్ సెక్రెటరీ కాగితపు సురేష్ ,బ్రాంచ్ నాయకులు గాండ్ల మొగిలి, వెంకట్రాజం, అశోక్, గడ్డం రమేష్, సుంకరి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ అధికారికి సన్మానం

*భూపాలపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్ మల్లెల సుబ్బారావును ఏరియా అధికారులు ఘనంగా సన్మానించడం జరిగిందనీ ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. జిఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొని పదవీ విరమణ పొందుతున్న మల్లెల సుబ్బారావు ను ఘనంగా సన్మానించారు. 42 సంవత్స రాలుగా వారు సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. తరువాత సన్మాన గ్రహీత మల్లెల సుబ్బారావు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియా లో జనరల్ మేనేజర్ గా పనిచేసిన కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఓ టు జి ఎం పోషమల్లు, ఏజెంట్ 1 గ్రూప్ వెంకటరమణ, ఏజీఎం జ్యోతి, ఏసీఎంఓ పద్మజ , ఇంచార్జి ఏరియా ఇంజనీర్ అరుణ్ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి జి యల్ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు.



# అనుమతులు లేకుండా వేల క్యూబిక్ మీటర్ల మట్టి అక్రమ రవాణా

**-సొలం వారి కుంటలో 20వేల క్యూబిక్ మీటర్ల మట్టితవ్వకాలు**

**-ప్రజాప్రభుత్వంలో అక్రమాలకు అడ్డుకట్ట పడేనా**

**-అధికారులకు మట్టిదొంగలు కనపడలేదా..!**

**-తెలిసినా చర్యలకు ఉపక్రమించే సాహసం చేయలేదా**

**-జర్నలిజానికి మచ్చ తెస్తున్న మట్టి ఘనులపై ప్రజల్లో విమర్శలు**



*బయ్యారం,ఏప్రిల్25,ప్రభాతవార్త:*
మండలంలోని బయ్యారం రెవెన్యూ గ్రామ పరిధిలో సొలంవారి కుంటలో గత కొన్ని నెలలుగా విలేఖరుల ముసుగులో కొంతమంది మట్టి తవ్వకాలు చేపట్టారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉండాల్సింది పోయి అందుకు భిన్నంగా బయ్యారం మండలంలో కొంతమంది జర్నలిస్టులు వ్యవహరిస్తున్నారు. జర్నలిస్టుల ముసుగు ధరించి అక్రమ మట్టి, ఇసుక దందాలు అనేక సంవత్సరాలుగా నడిపిస్తూ లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్మును గడిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. వారు చేసే అక్రమాలకు మండలంలో అడ్డుఅదుపు లేకుండా పోతుందని జర్నలిస్టు వృత్తికే మచ్చలా తయారవుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సొలంవారి కుంటలో సుమారుగా సుమారుగా 9వేల చదరపు గజాలలో 10మీటర్ల ఎత్తులో జెసిబి మిషన్‌తో సుమారుగా 15నుండి 20వేల క్యూబిక్ మీటర్ల మట్టిని మైనింగ్, రెవెన్యూ శాఖ, ఐ.బి అధికారుల అనుమతులు లేకుండా మట్టి అక్రమ వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులకు కనపడలేదా మరి వారికి అంతా తెలిసి నడిచిందా అని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేల క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జెసిబిల సహాయంతో ట్రాక్టర్‌లలో, లారీల్లో మట్టి అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనేది మిలియన్‌డాలర్ల ప్రశ్నగానే మిగిలింది. ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికైనా మండలంలో ఎంత మట్టి అక్రమ రవాణాకు గురైందో సర్వే చేసి వాహనాలను సీజ్‌చేసి జరిమానాలు విధించి ప్రభుత్వ ఆదాయానికి నిధులు సమకూర్చుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మట్టి అక్రమ రవాణాపై జిల్లా, మండల అధికారులు వెంటనే స్పందించి మట్టిదొంగలను అరికట్టి ప్రకృతిని, సహజ వనరులను కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు.

మహబూబాబాద్ వార్త

## గోర్ మాటి ఆత్మ గౌరవ సదస్సును విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

*మరిపెడ,ఏప్రిల్25,ప్రభాతవార్త:*



గోరుమాటి సదస్సును విజయవంతం చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో సంబందిత వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీల ఐక్యవేధిక ఆధ్వర్యంలో జరిగే సప్తభవాని మాతలు, ఆరుగురు జాతి గురవులు బాలాజి మహారాజ్, భవసంగ్ మహారాజ్, బుడియా బాబు, లింగ మసంద్, బోగ్‌బండారో కార్యక్రమాలకు హాజరవుతారన్నారు. ఏప్రిల్ 26న మాకుల భవసంగ్ మహారాజ్ వెంకటేశ్వరస్వామి వారి బండ్లు తిరిగే కార్యక్రమానికి పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బానోత్ సీతారాంనాయక్, రవినాయక్, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, భట్టునాయక్, నాయకులు రవినాయక్, బాసునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

*మరిపెడ,ఏప్రిల్25,ప్రభాతవార్త:*




జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు అతికిరాతకంగా దాడి చేయడం హేయమైన చర్య అని రెహమాన్య మసీద్ కమిఈ అధ్యక్షులు సయ్యద్ సర్వర్ అన్నారు. శుక్రవారం కమిటీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్రవాదుల దాడిలో అసువులు బాసిన యాత్రికులకు కన్నీటి నివాళులు అర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల కారణంగానే పాకిస్తాన్ తీవ్రవాదులు జమ్ముకాశ్మీర్‌పై విరుచుకపడి అమాయక యాత్రికులను కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యక్షులు ఎస్.కె యాకుబ్‌పాషా, అప్సర్, సయ్యద్, లతీఫ్, జహంగీర్, భాష, ఫియాజ్‌ఖాన్, సలీం, సాదిర్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో ఉగ్రదాడి అమానుషం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్25,ప్రభాతవార్త:*
కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిచేయడం అనుమానుషమని ముఫ్తి అలంగీర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఫారుఖి మసీదులో నమాజ్ అనంతరం ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి కులం, మతం ఉండదని హింసాకాండ దానికి ప్రధానమన్నారు. దేవంలోని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ముస్లింలు పనిచేయాలని, శాంతితో, సహనంతో మెలుగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అహ్మద్‌ఖాన్, మహ్మద్ అజీజ్, ఖలీల్, జాకీర్, ఇస్మాయిల్, సత్తార్, నిజాం, హకీమ్, రహిం, సలీం, సాజిద్, జావిద్, నజీర్, అలీం, బాబా, అబిద్, కలీం, పాషా, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మరిపెడను మలేరియా రహిత మండలంగా తీర్చిదిద్దుదాం

*మరిపెడ,ఏప్రిల్25,ప్రభాతవార్త:*



మరిపెడ మండలాన్ని మలేరియా రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సమిష్టిగా కృషిచేయాలని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనఫిలిస్ అనే దోమలు కుట్టడం వలన మలేరియా వ్యాపిస్తుందని గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్‌బాల్స్ వేసి దోమలు, లార్వాలు పెరుగకుండా అవగాహన కల్పించాలన్నారు. జ్వరం లక్షణాలు ఎవరికైనా కనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంప్రదించాలని, రక్తనమూనాలను పరీక్ష చేయించి మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స చేయడం జరుగుతుందన్నారు. పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, వెంకన్న, సుదర్శన్, మాధవి, లక్ష్మి, సాయిశ్రీ, సిరి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, నర్సయ్య, ఏఎన్‌ఎం సరళ, ఝాన్సీ, శ్రీదేవి, నాగమని, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ,ఏప్రిల్25,ప్రభాతవార్త:*



మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో ఈ నెల 27న శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమితి జిల్లా కోఆర్డినేటర్ ఐనాల పరుశురాములు కోరారు. శుక్రవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఈ నెల 27న స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని, శిభిరానికి వచ్చే వారు ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీకార్డు జీరాక్స్‌లు, ఫోన్‌నెంబర్, వివిధ జబ్బులకు రోజు వాడే మందులు తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జినక సువార్త, సతీష్, మంజుల, తులిస్యా, కృష్ణమూర్తి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో గార్ల ఆర్యవైశ్యులు

*గార్ల, ఏప్రిల్25 ప్రభాతవార్త:*



మరిపెడ బంగ్లాలో జరిగిన ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో గార్ల ఆర్యవైశ్య సంఘం పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నాళ్ళ లక్ష్మీనరసింహారావు ఆద్వర్యంలో మరిపెడ బంగ్లాలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ యచువజన సంఘం వాసవి సేవాదళ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గార్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పుల్లఖండం వేణుగోపాలరావు, సంఘం సభ్యులు అత్లులూరి సత్యనారాయణ, పుల్లఖండం శ్రీనివాసరావు, అత్తులూరి భాస్కర్, వేమిశెట్టి శ్రీనివాస్, అత్తులూరి వెంకన్న, పుల్లఖండం సతీష్, మిట్టపల్లి కామేష్, పులిమాటి రమేష్, పబ్బిశెట్టి రంగారావు, పుల్లఖండం విద్యాసాగర్, పబ్బిశెట్టి కళ్యాణ్, చారుగుండ్ల రవికుమార్, గెల్లా సతీష్, నారాయణరావు, శ్రీకాంత్, తదితరులున్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**-ఎంఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు**

*ఖానాపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. మండల కేంద్రంతో పాటు బుదరావుపేట, ధర్మరావుపేట, అశోక్‌నగర్ గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరు 17 తేమ శాతం ఉండేలా ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకురావాలని కోరారు. రైతులు అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో అంజనేయులు కాంగ్రెస్ నాయకులు వెంకటప్రసాద్, మండవ ప్రసాద్, సాగర్, ముస్తఫా, పల్నాటి శ్రీనుతో పాటు సిబ్బంది రాజు, వినయ్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా జై బాపు జై బీం జై సంవిధాన్

**మండలంలోని గ్రామగ్రామాన కార్యక్రమం చేపట్టాలి : ఎమ్మెల్యే డా.మురళినాయక్**

నెల్లికుదురు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త

భాతర రాజ్యంగ నిర్మాత అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వాఖ్యలు చేసినందుకుగాను ఆయన వత్తిడి తెచ్చేందుకు కాంగ్రేస్ పార్టీ దేశవ్యాప్తంగా జైబాపు జైబీం జై సంవిదాన్ కార్యక్రమాన్ని ఏఐసిసి అదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని పంక్షన్‌హాల్‌లో మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లాపార్టీ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరుకాగ విశిష్ట అతిదిగా విచ్చేసి




మాట్లాడుతూ.....జైబాపు జైబీం జై సంవిదాన్ కార్యక్రమంను మండలంలోని అన్ని గ్రామాల్లో ఖచ్చితమైన ప్రణాళిక ప్రకారం అందరు పార్టీ శ్రేణులు కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టి విజయవంతం చేయాలని,ఎవ్వరైన పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా విస్మరించినా,నిర్లక్ష్యం వహించిన పార్టీ పరంగా మూల్యం చెల్లింకోక తప్పదని హెచ్చరించారు.అనంతరం జై బాపు జై బీం జై సంవిధాన్ సంబందించిన ప్రతిజ్ఞ చేయించారు.పార్టీలో అందరు ఒక్కటే అని పాతకొత్త అనే బేదాభిప్రాయాలు రావొద్దని అందరు కలిసి వచ్చే స్దానిక సంస్దల ఎన్నికల్లో విజయదుందుబి మోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ నాయకులు ఎదెళ్ళ యాదవరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి,డిసిసి ఉపాద్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా డినాయకులు కాసం లక్ష్మారెడ్డి,మండల పార్టీ అద్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్‌గౌడ్,యూత్ మండల అద్యక్షులు మద్ది రాజేష్,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,వ్యవసాయ మార్కేట్ డైరెక్టర్లు యాకసాయిలు, నరేందర్, మల్లేషంలతోపాటు వివిద గ్రామాల అద్యక్ష, కార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాల్పులతో హత్యలకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**-నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ముస్లీం సహోదరులు**

గార్ల, ఏప్రిల్25 ప్రభాతవార్త:



ప్రకృతిఅందాలను ఆస్వాదించడానికి వచ్చిన సాధారణ, అమాయకులైన టూరిస్టులపై విఛక్షణారహితంగా కాల్పలు జరిపి హత్యలకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని గార్ల జమామసీదు కమిటి పెద్దలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ముస్లీంలు శుక్రవారం జుమా నమాజు అనంతరం జమామసీదు ఎదుట పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులతో చేసిన దాఢిని నిరసిస్తు నల్లబ్యాడ్జీలు ధరించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా మతపెద్దలు మాట్లాడుతు అమాయకపు టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి హత్యలకు పాల్పడటం ఘాతుకమైన, సహించరాని చర్యలని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈదుర్ఘటలను పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గార్ల జమామసీదు కమిటి అద్యక్ష, కార్యదర్శులు మహ్మద్ షఫియుద్దిన్, షేక్ బుడాన్, ఉపాద్యక్షులు మహ్మద్ రహిం, కమిటి సభ్యులు మహ్మద్ జల్పేఖర అలీ, షేక్ యాకూబ్‌జానీ, షేక్ అఫ్జల్, మహ్మద్ హైమద్, షేక్ సత్తార్, షేక్ యాకూబ్‌పాష, తదితరులున్నారు.

## రోడ్డు వెంట ఉన్న ముళ్ళ కంపలను తొలగించాలి

నెల్లికుదురు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



రోడ్డు వెంట ఉన్న ముళ్ళకంపలను తొలగించాలని ఏఐటియుసి మండల అధ్యక్షుడు యాసం వెంకన్న కోరారు. శుక్రవారం మండలంలోని నైనాలలో గ్రామపంచాయతీ సమీపంలో నుండి మాల బజార్ మీదుగా పార్వతమ్మ గూడెం కి వెళ్లే రోడ్లో రోడ్డు కిరువైపులా ముళ్ళ కంపలు అలుముకొని ప్రజలకు, పశువులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని తక్షణమే అధికారులు స్పందించి ముళ్ళ పొదలను తొలగించాలని డిమాండ్ చేశారు.మాల బజార్లో విద్యుత్తు వెలుగులు(వీధి దీపాలు)లేక అంధకారంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే అధికారులు స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వంగ బిక్షం,ఆకుల బక్కుల, ఉప్పలయ్యతోపాటు తదితరులు ఉన్నారు.

## ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 25



పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తొయిబా ఉగ్రవాదులు పహల్గాంలో 26 మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్నారు ఈ ఉగ్రవాద చర్యను ఖండిస్తూ మండల కేంద్రంలోని మసీద్ఏఅక్సాలో శుక్రవారంజమ్మా నమాజ్ లో ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు ధరించి నమాజ్ చేశారు ఉగ్రదాడికి ఈ విధంగా నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మరియు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళులు

నరసింహులపేట: ప్రభాతవార్త



పహల్ గ్రామంలో ఉగ్రవాద దాడిలో మంగళవారం భారతీయ పౌరులపై జరిగిన ఉగ్రవాది దాడికి నిరసనగా మండల కేంద్రంలో శుక్రవారం మసీదులో ముస్లిం సోదరులందరూ నల్ల బ్యాడ్జి ధరించి జమ్మ సమాజ ప్రార్థనలో పాల్గొని ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మజీద్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్,,నరసింహులపేట మజీద్ కమిటీ అధ్యక్షుడు జావేద్, మైనుద్దీన్,తాహెర్,నయీమ్ పాషా, ఖాజా,అన్వర్,మదర్ జాఫర్,అఫ్జల్, జాని తదితరులు పాల్గొన్నారు.

## కష్టంలో ఉన్న కార్యకర్తకు అండగా ఉంటాం

నరసింహులపేట. ప్రభాతవార్త25

కష్టంలో ఉన్న కార్యకర్తకు అండగా ఉండి ఆదుకుంటామని రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ అన్నారు శుక్రవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభిమాని యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి కష్టసుఖాలు పాలుపంచుకుంటూ అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ ఎల్లారెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న కొత్త నరసింహారెడ్డి బేతమల్ల వెంకన్న తోకల వెంకట్ రెడ్డి శీను నాగరాజు ఆంజనేయులు రమేష్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సురేష్

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 25

ప్రపంచ మలేరియా దినోత్సవం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకుంటామని దోమ కాటు ద్వారా మలేరియా వ్యాపిస్తుందని ఆడ అనాఫిలిస్ దోమ కుట్టినప్పుడు దాని శరీరంలోని ప్లాస్మోడియం సూక్ష్మ క్రిమిజీవులు మానవ దేహంలోకి ప్రవేశిస్తాయని మనిషి శరీరంలోకి చేరాక రక్తం నుంచి కాలేయంలోకి చేరి అక్కడ వాటి సంఖ్య వృద్ధి చెందుతుందని సాధారణంగా ప్లాస్మోడియం శరీరంలోకి చేరిన వారం, పది రోజుల వరకు ఎలాంటి లక్షణాలు కనిపించవని ఈ సమయంలో శరీరంలోని ప్లాస్మోడియం సూక్ష్మ క్రిమిజీవులు తమ సంతతిని వృద్ధి చేసుకుంటాయి తర్వాత ఇవి ఎర్ర రక్త కణాల్లోకి ప్రవేశించి వీటి వల్ల ఎర్ర రక్త కణాలు చలి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉండటం, ఆయాసం మొదలైనవి మలేరియా లక్షణాలని ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వల్ల మెరుగైన చికిత్స అందిచవచ్చని ఇది ఎక్కువగా దోమకాటు ద్వారా వ్యాపిస్తుంది కాబట్టి ప్రజలు దోమలు ఉండకుండా చూసుకోవాలి ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

నరసింహుల పేట., ఏప్రిల్ 25, ప్రభాతవార్త

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మొదటి వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి మండలంలో గ్రామ గ్రామాన సీసీ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహించడం జరిగిందన్నారు.కేవలం నరసింహులపేట మండల కేంద్రంలోనే కోటి యాభై లక్షలు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చడం జరుగుతుందని,బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనులు అధికారం పోయినాక అది చేస్తాం ఇది చేస్తాం అని మాయమాటలు చెప్తుందని బీఆర్ఎస్ పార్టీ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేవేస్తామని దీనికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అలవాల శ్రీనివాస్,గ్రామపార్టీ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ అనురాధ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచినీళ్ల రఘు, కాసయ్యాకయ్య,గౌనియాదగిరి ఎర్రనాగివెంకన్న,యాకయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.



# పాకిస్తానీ తీవ్రవాదుల దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## టేకుమట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## కొవ్వొత్తులతో ఘన నివాళి

*టేకుమట్ల ఏప్రిల్ 25 ప్రభాతవార్త:*



ఇటీవల కాశ్మీర్ పహాల్గం ప్రాంతంలో పాకిస్తానీ తీవ్రవాదులు 30 మంది టూరిస్టులను అతి కిరాతకం కాల్చి చంపడం హిందూ బంధువులందరికీ ఎంతో మనోవేదనకు గురి చేసిందని అట్టి దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పాకిస్తాన్ తీవ్రవాదుల చేతిలో హతమైన హిందూ బంధువులందరి ఆత్మ శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో అన్ని మతాల సమ్మేళనంగా ఉంటుందని, అలాంటి ప్రజాస్వామ్య దేశంలో పాకిస్తాన్ తీవ్రవాదులు అక్రమంగా భారతదేశంలోకి చొరబడి మతోన్మాదాన్ని సృష్టిస్తూ దేశంలో అల్లర్లు చెలరేగిస్తున్నారని, ఖబర్దార్ పాకిస్తానీ తీవ్రవాదుల్లారా.. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగీ రవి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్, కోయల చిరంజీవి, పెసర విగ్నేష్ బిక్కినేని సంపత్ రావు, అరే కొండ రాజయ్య, పంజాల రవి, తదితరులు పాల్గొన్నారు.

# రజోత్సవ బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

## బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలపాక బిక్షపతి

*రేగొండ ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



ఈనెల 27న బిఆర్ఎస్ తలపెట్టిన రజోత్సవ భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లాలని బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి పిలుపునిచ్చారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలపాక బిక్షపతి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలబిలిస్తున్న రైతు వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఎలక తొట్టిలో జరిగే కెసిఆర్ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని కోరారు. నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, గోగుల చంద్రశేఖర్ రెడ్డి, మేకల రమణారెడ్డి, మేకల శంకర్, మేకల రాజు, దుంపేటి పోషాలు, ఏనుగు లింగారెడ్డి, రొంటాల ప్రశాంత్, భూటాన్ బుచ్చిరెడ్డి, మైసస్ సృజన్, మైస వీర్రాజు, రాజశేఖర్, పోలేపాక అజిత్ డార్విన్, చల్ల అశోక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ బంద్ విజయవంతం..

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*

కాశ్మీర్ పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన హిందువులకు భూపాలపల్లి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నివాళులర్పించి అనంతరం భూపాలపల్లి లో ర్యాలీ నిర్వహించి భూపాలపల్లి సంపూర్ణ బంద్ పట్టణ ప్రజలు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యాపారస్తులు, ఆర్యవైశ్యులు, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

*చిట్యాల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మృతుడి కుటుంబానికి రూ 40 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి సహచరులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన అనుమ రాజు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. !!!విషయం తెలుసుకున్న 200506 పదవ తరగతి!!!బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూ.40,000 లను సేకరించిన నగదును మృతుని పిల్లల పేరు మీదుగా పోస్ట్ ఆఫీస్ లో జమ చేసి!!!జమ చేసిన ధ్రువపత్రాలను శుక్రవారం మృతుని దశదినకర్మ రోజు కుటుంబ సభ్యులకు అందజేశారు. !!!!!!ఈ కార్యక్రమంలో చింతల మహేందర్, మురహరి భానుచందర్, ఉయ్యా!!!లరమేష్, కల్వచర్ల రాము, పాసిగంటి మహేందర్, ఏకు అశోక్, రాయిని శ్రీకాంత్, ఎండి సాజిత్, కమ్మగాని బాలకృష్ణ, శ్రీపతి రమేష్, నాగబాబు, తిరుపతి, క్రాంతి, రామచందర్, రవీందర్, రాజు తదితరులు తల్గొన్నారు.

# సహకార సంఘాలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు ద్వారా గ్రామీణ మహిళలకు, యువతకు ఉపాధి కల్పన అలాగే సన్న, చిన్నకారు రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఎంతో దోహదపడతాయని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 మరియు రైతు ఉత్పత్తి సంఘాల అభివృద్ధి అనే అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ..2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించినట్లు తెలిపారు. సహకార సంఘాలు గ్రామీణ ప్రాంత ప్రజల పేదరికం తగ్గింపు, ఆర్థిక స్థితి స్థాపకత కోసం సమ్మిళిత వృద్ధికి ఎంతో దోహదపడతాయని అన్నారు. సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయనేది ఈ సంవత్సరం ఇతివృత్తం స్లోగన్ గా తీసుకున్నట్లు తెలిపారు. నేటి ప్రపంచ సవాళ్లకు ధీటుగా సహకార సంస్థలు సామాజిక, ఆర్థిక పర్యవరణ కోణాలను ఎదుర్కొని అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం అన్ని రకాల జాతీయ సహకార సంస్థలతో చర్చలు జరిపి మెరుగైన ఫలితాలు సాధనకై కృషి చేస్తున్నట్టు తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లోని 8 లక్షల పైచిలుక సహకార సంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నదన్నుగా నిలుస్తూ, పట్టణ, గ్రామీణ, బడుగు బలహీన వర్గాల పేదరిక నిర్మూలనలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని వారి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. చిన్న సన్న కారు రైతులకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగపరచడానికి సరికొత్త అభ్యుదయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆర్థిక స్వావలంభన దిశగా, సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ వ్యవసాయ రంగాన్ని సహకార రంగంతో ముడివేసి జాతీయ స్థాయిలో సుమారు 10 వేల రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటుకు భారత సహకార మంత్రిత్వ శాఖ ప్రతిపాదించగా తెలంగాణలో 311 సంఘాలను ఎంపిక చేశారని వాటిలో మన భూపాలపల్లి జిల్లాలో 4 సంఘాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా సహకార అధికారి వాలియానాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్, సింగిల్ విండో చైర్మన్లు, కార్యదర్శులు, సహకార అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పహల్గామ్ ఘటన పిరికిపంద చర్య.

## చిట్యాలలో శాంతి ర్యాలీ.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి.

*చిట్యాల ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్ పై ఉగ్రదాడి పిరికిపంద చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్, బిజెపి శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ , మండల కేంద్రం మీదుగా వెంకట్రావుపల్లి (సి ) వరకు సాగింది. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ లు మాట్లాడుతూ పహల్గామ్ లో జరిగిన దాడులతో భారతీయ స్ఫూర్తిని దెబ్బతీయలేరని అన్నారు. భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మరణించిన 27 మంది భారతీయుల ఆత్మ శాంతి కలగాలంటే ఉగ్రవాదులకు మద్దతిస్తున్న దేశానికి గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, హిందూ సంఘాలు ,యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఉగ్రవాద సంస్థలన్నింటిని భూస్థాపితం చేయాలి

## -ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు

## -ఎండి ఇస్మాయిల్

*సంగెం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

ప్రపంచ దేశాల్లో ఉగ్రవాద సంస్థలు ఎక్కడ ఉన్నా భూస్థాపితం చేయాలని ముస్లిం మైనార్టీ ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా నాయకులు మహ్మద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. ఇటీవల జమ్ము సౌత్ కాశ్మీర్‌లోని అనంత్‌నాథ్ జిల్లా పహల్గావ్‌లోని బైసారన్ ప్రాంతంలో పర్యటన చేస్తున్న పర్యటికులపై పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులు 28మందిని నిర్దాక్షణ్యంగా కాల్చి చంపిన ఘటనపై సంగెం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కొవ్వత్తులతో నిరసన ర్యాలీలు నిర్వహిస్తూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజున సంగెం మండల కేంద్రంలోని ముస్లిం, మైనార్టీ సంఘం జమామజీద్ కమిటీల ఆధ్వర్యంలో ఉగ్రవాదుల సంస్థలకు వ్యతిరేకంగా శుక్రవారం రోజున నమాజ్ చేసిన అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహిస్తూ ఉగ్రవాదులను ఉరితీయాలని వారిని వెంటాడి వేటాడి చంపాలని నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మరణించిన వారందరికి జోహార్లు అర్పిస్తూ వారి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు అల్లాను ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎండి. ఇస్మాయిల్ మాట్లాడుతూ జమ్ము కాశ్వీర్‌లలోని అందమైన ప్రదేశాలను తిలకించడానికి వెళ్లిన పర్యటకులపై భార్య ముందే కాల్చి చంపిన ఉగ్రవాదుల ఘటన తనను కలిచివేసిందని ఇది పరికిపంద చర్యగా అభివర్ణించారు. ప్రపంచ దేశాల్లో ఉగ్రవాద సంస్థల్ని ఎక్కడ ఉన్న వాటిని భూస్థాపితం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన డిమాండ్ చేశారు. అలాంటి సంస్థలకు మద్దతునిచ్చే వారిని ఎట్టి కోసానైనా ఉపేక్షించవవద్దని ఆయన హెచ్చరిక చేశారు. ఇలాంటి మతోన్మాద ఉగ్రవాదులు ఏమతాలలో ఉన్న సరే అలాంటి వారిని వారు ప్రాణాలు వదిలే దాక ఉరికంబం ఎక్కించి ఉరితీయాలని, వారు పట్టుబడని యెడల వెటాడి వెంటాడి కాల్చి చంపాలని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. 28మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను ఎక్కడ కుండా జల్లెడ పట్టి వెంటాడి వేటాడి కాల్చి చంపాలని లేదా వారిని తీసుకొచ్చి చిత్రహింసలకు గురిచేసి ఉరితీయాలని ముస్లిం మైనార్టీ జమా మజీద్ కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో జమమజీద్ కమిటి మండల మాజీ కోఆప్షన్ మెంబర్ మన్సూరి అలీ, ఎండి.ఖలీల్‌సాబ్, వాజిసాబ్ సైన్యం నాయకులు ఖాజాపాష, ఎండి.సోహెల్‌వలీసాహెబ్, ఎండి.బక్రోద్దిన్, ఎండి.పాషా, ఎస్కే.ఖాజాపాషా, ఎండి.హైమద్‌పాషా, వివిధ గ్రామాల ముస్లిం మైనార్టీ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మలేరియా నిర్మూలనకు కృషిచేయాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



మలేరియా నిర్మూలనకు కృషిచేయడంతోపాటు గ్రామస్థాయిల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జనగామ బస్టాండ్ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియాను అరికట్టాలంటే ప్రతీఒక్కరికి అవగాహన కార్యక్రమాలు గ్రామస్థాయిలో నిర్వహించాలని, డ్రై డే ప్రాముఖ్యతను వివరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, నీటిగుంతల నిర్వహణ, నీటి కుళాయిలు, విసిరేసిన ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ లేకుండా, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ కంటేయినర్స్ తదితర వస్తువులు ఇష్టానుసారం విసిరేయకుండా, కూలర్లలో నీటి నిల్వ తదితర విషయాలపై గ్రామస్థాయిల్లో, అవగాహన నిర్వహించినట్లయితే దోమ ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చని ప్రజలకు తెలియజేయాలన్నారు. అదేవిధముగా, దోమ తెరలువాడే విధంగా, కిటికీలకు జాలీలను, సాయంత్రం వేళల్లో తొందరగా కిటికీలు, తలుపులు మూయడం, చిన్న పిల్లలకు సాయంత్రం వేళల్లో పూర్తీ డ్రెస్ ధరించే విధంగా అవగాహన కల్పించడం తదితర విషయాలపై అవగాహన కల్పించాలని, దోమ కాటు నుండి కాపాడుకునే పద్దతులతో పాటు, దోమకాటు ద్వారా వచ్చిన వ్యాధులకు సకాలములో చికిత్సలు అందేవిధంగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా మలేరియా నివారణకు కృషి చేసిన సిబ్బంది టి.రవీందర్ ఎస్‌యుఓ, ముస్తఫా ఫీల్డ్ వర్కర్, అలివేలు మంగ ఏఎన్ఎం, యాదలక్ష్మీ ఆశలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా.కె.మల్లిఖార్జున్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డా. అశోక్, డా.కమల్‌హసన్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువుల కుంటలన్నింటికి ఎఫ్‌టీఎల్ బఫర్‌జోన్ హద్దులు ఏర్పర్చాలి

## -రంగప్పచెరువులో వెలసిన అక్రమ వెంచర్ల ప్లాట్ల రాళ్లను తొలగించాలి

## - జిల్లా కలెక్టర్‌కు సీపీఎం జిల్లాకార్యదర్శి కనకారెడ్డి వినతి

## - "వార్త ప్రభావం"

*జనగామ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని ఆరు చెరువు కుంటలకు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ పరిధిని నిర్ణయించి హద్దులు ఏర్పాటు చేసి చెరువు సికాల ఆనుకొని ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉన్న అక్రమ లేఅవుట్ లేని వెంచర్ల ప్లాట్ల రాళ్లను తొలగించి చెరువుకుంటల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జనగామ పట్టణ కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషాకు మెమోరాండం తోపాటు జనగామ పట్టణంలో వివిధ ప్రజా సమస్యల పైన కూడా మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి భవిష్యత్తు తరాల కోసం నీటి వనరుల పరిరక్షణ కోసం చెరువు కుంట శిఖం భూములను చెరువుకుంటలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని అన్నారు జనగామ పట్టణంలో ఉన్న ఆరు చెరువుకుంట శికాలలో ఇప్పటికే మూలోని కుంట బతుకమ్మ కుంట బండకుంట ప్రభుత్వ అవసరాల తో పాటు ఇతర ప్రజల అవసరాల కోసం ఈ కుంటలు మొత్తం పోయాయి అని అన్నారు. 32ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రంగప్ప చెరువు చుట్టూ ఇల్లువెలసి అలాగే ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలోని భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు యదేచ్ఛగా ప్లాట్లు చేసి రోడ్లు వేసి అక్రమార్కులు విక్రయించారు అని తెలిపారు. దీనివల్ల చెరువు సైజు గినదినం తగ్గిపోతూ నీటి నిల్వ సామర్థం తగ్గిందన్నారు. అలాగే కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న గార్లకుంట, కొత్తకుంట లో దట్టమైన మురికి కంప చెట్లు మొలసి పాములు విషపురుగులకు ఆవాసంగా మారిపోయిందన్నారు. అందుకోసం చెట్లను తొలగించి కట్టల మరమ్మతులు చేసి నీటి నిల్వ ఉండే విధంగా చూడాలని కోరారు. చెరువు కుంటలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచాలని అని తెలిపారు. నిత్యం వేలాదిమంది జనగామ పట్టణానికి విద్యా వైద్యం వ్యాపారం తదితర అవసరాల కోసం వచ్చే బాణాపురం ఎల్లంల రోడ్డు అండర్ ప్రోస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని అంతేకాకుండా వందలాది కుటుంబాలు నివాసం ఉంటున్న బాణాపురంలో స్మశాన వాటిక లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. స్మశానవాటిక కోసం రంగ చెరువు శిఖంలో భూమి కేటాయించాలని ఏసి రెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలని ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని మూడో విడత ఇందిరమ్మ స్థలాలలో ఇల్లు కట్టుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి కరెంటు సౌకర్యం మంచినీటి వసతులు కల్పించాలి జనగామ పట్టణంలో కోతులు కుక్కలను నివారించే ప్రజలను రక్షించాలని డిమాండ్ చేస్తూ వివిధ సమస్యలపై మేమోరాండాల ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ ధర్మబిక్షం నాయక్ పల్లెర్ల లలిత ఎర్ర రజిత మేడ ఆనంద్ గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

## పాత వసతి గృహం నుండీ విద్యార్థులను షిఫ్ట్ చేయాలనీ కలెక్టర్ ని కోరిన.. మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి..

## శిదిలావస్తు లో ఉన్న భవనం లో బాలికలను పెట్టడం ప్రమాదం అన్న కలెక్టర్

## గిరిజన విద్యను బాగుచేస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,*



చిరుత పల్లి 2 బాలికల ఆశ్రమ పాఠశాల పూర్తిగా శిదిలావస్తుకు చేరుకోవడంతో పై కప్పు ఊడి పిల్లల నెత్తిమీద పడుతోందనే విషయంపై ఫిర్యాదులు మీడియా కథనాలు రావడంతో ఆదివాసి నవ నిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి కలెక్టర్ కి తెలపడంతో స్పందించారు. శుక్రవారం చిరుతపల్లి గ్రామానికి వచ్చి భవన నిర్మాణం పనులు పరిశీలించారు. వీలైనంత త్వరగా నిర్మాణం పనులు పూర్తి చేయాలనీ ఐటీడీఏ ఏఈ ని ఆదేశించారు. మే మొదటి వారం కల్లా ఎటువంటి పెండింగ్ పనులు ఉండొద్దు అన్నారు. ఆదివాసీ, గిరిజన విద్యను, ఆరోగ్యాన్ని బాగు చేయడంలో ఎటువంటి అలసత్వం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తామని గ్రామస్థలకు వివరించారు. గిరిజన విద్యను బాగుచేయుటకు తాను కట్టుబడి ఉన్నాని కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి నూతన భవనంలోనే అన్ని సౌకర్యాలు కల్పించుతామని అన్నారు. పాత భవనం నుండీ బాలికలను కొత్త భవనం లోకి మార్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు .ఏ చిన్న సమస్య తలేత్తకుండా చూసుకోవాలని తహసీల్దార్ లక్షి ్మ రాజయ్య ను, ఎంపీడీఓ రాజేందర్ ప్రసాద్ ని ఆదేశించారు. మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి పాఠశాలకు సంబంధించి కలెక్టర్ కు ఇచ్చిన ప్రతి సమస్య నా దృష్టిలో ఉందన్నారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి , ఎంపీడిఓ రాజేంద్ర ప్రసాద్ , తహసీల్దార్ రాజయ్య, డిటి మహేందర్, గ్రామస్తులు ఇర్ప బాబు, రాంకుమార్, నారాయణ, మహేష్, రాంబాబు

# డ్రగ్స్ నిర్మూలనపై పోరు యాడ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

## జేపీసీ చైర్మన్ లక్ష్మారెడ్డి

## డ్రగ్స్ దేశ భవిష్యత్తును దూరం చేస్తుంది: డాక్టర్ సుధాకర్

*భీమదేవరపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త:*



డ్రగ్స్ నిర్మూలన మహమ్మారి గ్రామస్థాయి నుండి తరిమికొట్టేందుకు పోరుయాత్ర చేపట్టడం జరిగింది. శుక్రవారం రోజున డ్రగ్స్ నిర్మూలనపై పోరు యాత్ర ముల్కనూర్ ప్రైవేట్ సమావేశ మందిరంలో జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వలక్ష్మారెడ్డి ఈ సందర్భంగామాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత పదార్థాలైన డ్రగ్స్ మహమ్మారి గ్రామాల్లోకి చేరడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తరిమికొట్టే బాధ్యత తల్లిదండ్రులది పిల్లలదే అని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు అభివృద్ధి యువత మీదనే ఆధారపడి ఉందని కానీ డ్రగ్స్ మహమ్మారి దేశ భవిష్యత్తుకు యువతను దూరం చేస్తుందని వెంటనే యువత పెడదోవ పట్టకుండా చూడాల్సిన బాధ్యత మనదే అని విశిష్టాథిది డాక్టర్ సుధాకర్ అన్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరును గత వారం రోజుల నుండి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించామని, పోరు యాత్రలోఅధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం అభినందనీయమని డ్యాగల సారయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ మాజీ సర్పంచ్ మాడుగుల కొమరయ్య, మాజీ ఉపసర్పంచ్ కొలు గురి రాజు, ఏబీఎందేవానంద్ ఉమామహేశ్వర్, ఎదులాపురం తిరుపతి, చె ప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి కండే సుధాకర్ మహిళా సంఘ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవితకు స్వాగతం పలికిన మహిళా నాయకులు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి.*



ఎల్కతుర్తి మండలంలోని చింతల పల్లిలో సిల్వర్ జూబ్లీ 25 సంవత్సరాల టిఆర్ఎస్ సభ స్థలాన్ని పర్యవేక్షణ సందర్భంగా మండల కేంద్రనికి వచ్చిన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల కవిత కు ఆహ్వానం పలికిన ఎల్కతుర్తి మహిళా సోదరీమణులు మాజీ జెడ్పిటిసి రమా రవీందర్ గౌడ్ మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ ఎంపీపీ తంగేడ శాలిని మహేందర్. సంకీర్తన. ప్రహల్లాద రావు గుంటుర్ పల్లి మహిళ నాయకురాలు కృష్ణవేణి.మెరి.మాజీ ఎంపిటీసీ యశోద రాజేశ్వర్ రావు.

# సభ స్థలాన్ని పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యేలు ఎంపీలు సర్పంచులు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి.*



ఎల్కతుర్తి మండల కేంద్రంలో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సందర్భంగా కెసిఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని చింతలపల్లి దగ్గర సభ స్థానాన్ని పర్యవేక్షి స్తున్న మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు వారితోపాటు దుగ్యాని సమ్మయ్య పర్యవేక్షి ంచి మీడియాతో మాట్లాడారు వారు మాట్లాడుతూ 33 జిల్లాల నుండి వస్తున్న జన సమీకరణ కోసం కేసీఆర్ 10 లక్షల మంది సభ విక్షి ందుకు వీలుగా అన్ని రకాలుగా ఏర్పాటు చేసినట్లుగా వారు తెలిపారు అదే విధంగా ప్రజల కోసం వాటర్ బాటిల్లు మజ్జిగ ప్యాకెట్లను రెడీగా ఏర్పాటు చేస్తున్నట్లు వారన్నారు ఈ సభతో కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో గోపాల్పూర్ ఎంపిటిసి యశోద రాజేశ్వరరావు ఎమ్మెల్సీల తో పాటు మనోహర్ రెడ్డి టిఆర్ఎస్ కార్యకర్తలు మొదలవారు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో రాష్ట్ర ఐదవ ర్యాంకు సాధించిన పాతకోటి లక్ష్మీప్రణవి

*బచ్చన్నపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



ఇంటర్మీడియట్ స్టేట్ ఐదవ ర్యాంకును పాత కోటి లక్ష్మీప్రణవి సాధించింది. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన లక్ష్మీప్రణవి విద్యార్థిదశ నుంచే ఒక వ్యక్తి నిర్దిష్ట లక్ష్యం చేసుకుని చదివితే ఆ లక్ష్యాన్ని అవలీలగా చేరవచ్చని నిరూపించింది. వివరాల్లోకి వెళితే జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పాతకోటి మల్లేశం-పద్మ దంపతుల కూతురు లక్ష్మీప్రణవి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి లో 440మార్కులకు గాను 434మార్కులు సాధించి రాష్ట్రంలోనే ఐదవ ర్యాంకు సాధించిన వ్యక్తిగా నిలిచింది. లక్ష్మీప్రణవి రాష్ట్రంలో ఐదవ ర్యాంకు సాధించినందుకు గాను ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్, గ్రామస్తులు అభినందించారు. పై చదువులు చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్

నడికూడ, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:

చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభను దేశంలోనే అతిపెద్ద సభగా రికార్డుసృష్టించే విదంగా ఈ సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్వి నడిగూడెం మండల అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. ఈ నెల 27 న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సుమారు 1300 ఎకరాల సువిశాల ప్రదేశంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయని తెలిపారు.నడికూడ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సభకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వెంకటేష్ కోరడం జరిగింది.

## ఉగ్రవాదుల చర్యకు నిరసనగా నెల్లుట్ల గ్రామ యువకుల నిరసన

*లింగాలఘణపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*



నిన్నటి రోజున జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో భారతీయ టూరిస్టులపైన జరిపిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఈ దాడిలో చనిపోయిన కుటుంబాలకు మనోధైర్యం కలగాలని కోరుకుంటూ శుక్రవారం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ యువకులు అందరు కలిసి వందే మాతరం అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర కొవ్వతులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా దుర్ఘటనలో తమ ప్రాణాలను కోల్పోయిన కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భగవంతుడు మనోధైర్యాన్ని , శక్తిని కల్పించాలని, గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని మనస్పూర్తిగా కాంక్షించారు. మతం ఎవ్వరినీ చంపమని చెప్పదని, మతం ముసుగులో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులందరిని కఠినంగా శిక్షించాలని భారత ప్రభుత్వం ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.

## ట్రస్మా హడక్ కమిటీ కన్వీనర్ గా వాల శశిధర్ రావు

*మల్హార్ రావు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*



మండలంలోని పెద్ద తుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ వాల శశిధర్ రావును కాటారం సబ్ డివిజన్ ట్రస్మా నూతన హడక్ కమిటీ కన్వీనర్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హడాక్ కమిటీ సభ్యులుగా జే.నవీన్, ఏ పృథ్వి రావు, బి.రమణ రెడ్డి,వి సుభాష్ చంద్ర బోస్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వాల శశిధర్ రావు మాట్లాడుతూ మా మీద ఉన్న నమ్మకంతో 3 నెలల వరకు మాకు ఇచ్చిన ఈ హడక్ కమిటీని సక్రమంగా నిర్వహిస్తామని అదేవిధంగా మాకు ఈ అవకాశం కల్పించిన అధ్యక్షుడు కొట్టే శ్రీశైలం మరియు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిపట్ల నిరసన

*రఘునాథపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*




జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల్ల రవిగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని అనంత నాగ్ జిల్లా పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగ ఖండిస్తూ, మృతుల ఆత్మ శాంతించాలి అని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వారి కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని జమ్మూ కాశ్మీర్ అందమైన పర్యాటక ప్రాంతంలో ఇలాంటి ఘటనలు చాలా దురదృష్టకరం, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వ పూర్తి బాధ్యత వహించాలని గాయపడిన కుటుంబాలకు మెరుగైన చికిత్స అందించి వారి కుటుంబాలకు ధైర్యాన్ని చేకూర్చాలి అదేవిధంగా ఉగ్రదాడి బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకొని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉన్నది దాడికి బాధ్యులైన వారిని వెంటనే పట్టుకొని ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సమయంలో దేశప్రజలు అందరు ఒక్కటై బాధితకుటుంబలకు అండగా నిలబడాలని కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, మార్కెట్ డైరెక్టర్ ఎం.డి బాబుమియా, యువజన నాయకులు నీలం యువరాజ్, పేర్ని రవి, ప్రభాకర్, కడారి రవి ,పెర్ని ప్రసాద్, లెనిన్, శేషి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు

*భూపాలపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలులోరైతులు ఆవేదన చాలా ఉందని, ఎవరు తప్పు చేసినా ఉపేక్షిం చేది లేదని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, డిఆర్డీఏ, సహకార, వ్యవసాయ, సింగిల్ విండో చైర్మన్, ట్రాన్స్ పోర్టర్లుతో యాసంగి ధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి దగ్గర సమస్యలున్నాయని, సరిదిద్దుకోవాలని సూచించారు. నేను రైతులు పడుతున్న ఇబ్బందులు చెపుతున్నానని, పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని, రైతులకు నష్టం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయడం లో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో జరిగే సంఘటనలు తాను చెప్తున్నానని రైతులను ఇబ్బందులు పెడితే ఈ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. గన్ని బస్తాలు తగ్గించి ఇస్తున్నారని సింగిల్ విండో చైర్మన్లు ఎమ్మెల్యే దృష్టికి తేగా తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిఎం ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో పరదాలు, టార్పాలిన్లు, కాంటాలు ఇవ్వడం లేదని అలాట్మెంట్ కూడా చేయడం లేదని తక్షణమే ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పులు జరుగుతే ఎందుకు చర్యలు తీసుకోవద్దని ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి సకాలంలో ధాన్యం రవాణాలో ఇబ్బందులు వస్తే బ్లాక్ లిస్టులో పెడతామని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ధాన్యం రవాణా వాహనాలకు జీపీఆర్ఎస్ పెట్టాలని, ఆర్టిఒ ద్వారా తనిఖీ చేపిస్తామని తెలిపారు. అన్ని వాహనాలు నంబర్లతో సహా డ్రైవర్ ఫోన్ నంబర్లు ఇవ్వాలని సూచించారు. ధాన్యం కొనుగోలు జరిగి ట్రక్ షీట్ ఇచ్చిన తరువాత రైతులకు బాధ్యత లేదని, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లదే బాధ్యతని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డిఆర్డిఓ నరేష్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, సింగిల్ విండో చైర్మన్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.




## భూ భారతి చట్టం రైతులకు ఓ వరంభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*రేగొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*




భూ భారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ఇది రైతులకు ఓ వరం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక, గోరి కొత్తపల్లి మండలంలోని చిన్నకోడపాక రైతు వేదికలో రెవెన్యూ అధికారులు భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై మాట్లాడారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు మేధావులు, రైతు సంఘాల అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతి ని తీసుకు వచ్చిందని అన్నారు. భూ భారతి చట్టం యొక్క అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. లోప భూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారిలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చిందని అన్నారు. దీంతో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భూభారతి కి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాలలో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్న, అమ్మిన లైసెన్స్ సర్వేయర్ ద్వారా అద్దులతో మ్యాప్ తయారుచేసి పట్టాదారు పాస్ పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసిల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డీవో, ఆర్డీవో నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలు చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూధార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉన్న ఇందిరమ్మ నమూనా ఇంటి పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అక్కడున్న అధికారులకు, గుత్తెందార్లకు పలు సూచనలు చేశారు. ఇంటి నిర్మాణ పనులకు నాణ్యతతో యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని కోరారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెప్పులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యేరేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 54 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూపాయలు 22, 25, 000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చుచేసి కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకోలేని వారికి సీఎం ఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జాన్ రావు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

### తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి

*గణపురం ఏప్రిల్ 25 ప్రభాతవార్త*

జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై టెర్రరిస్టుల దాడి అత్యంత హేయమైన, పిరికిపంద చర్య అని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి అన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ మేరకు ఎన్టీఆర్ సెంటర్ లో కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. కృష్ణమూర్తి, మార్త రమణయ్య, దూలం కుమారస్వామి గౌడ్, బోనాల శంకర్, మామిండ్ల చంద్రమౌళి గౌడ్, మచ్చిక లక్ష్మీ ్మ నారాయణ గౌడ్, తదితరులున్నారు.